
ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

శుక్రవారం 03, మార్చి 2023 16 పేజీలు

16లో...

## శోభాయమానంగా నూతన సువర్ణ ద్వాదశ దివ్య వాహనాలకు అంకురార్పణ

# బండ బాదుడు




**భారంగా పరిణమించిన గ్యాస్ ధరల పెంపు**

**సబ్సిడీల ఎత్తివేతతో అందని నగదు బదిలీ**

**నేడు ఆందోళనలకు పిలుపునిచ్చిన బిఆర్ఎస్**

గ్యాస్ ధరలు పెంచుతూ పోతూ కేంద్ర ప్రభుత్వం పేదల ప్రజల నడ్డి విరుస్తోంది. కేంద్ర ప్రభుత్వం కొంత కాలంగా దశల వారీగా గ్యాస్ ధరలు పెంచుతుండడంతో రాజకీయ పక్షాలు, ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ధరలు తగ్గించాలని ఆందోళనలు చేస్తున్నారు. మహిళలు సైతం స్వచ్ఛంధంగా ముందుకు వచ్చి ఆందోళనలో పాల్గొంటున్నారు. సామాన్య ప్రజల ఆగ్రహం కట్టలు తెంచుకుంటుంది. గృహ అవసరాలకు సంబంధించిన 14.2 కేజీల సిలిండర్‌పై తాజాగా కేంద్ర ప్రభుత్వం రూ. 50 పెంచగా వాణిజ్య అవసరాలకు ఉపయోగించే 19 కిలోల గ్యాస్ సిలిండర్ ధర రూ. 350.50 పెంచడంతో ప్రజలపై భారం పడింది. అంతే కాకుండా గ్యాస్‌పై సబ్సిడీలు ఎత్తివేయడంతో నగదు బదిలీ కూడా కొంత కాలంగా అందడం లేదని గ్యాస్ వినియోగదారులు అంటున్నారు.

ఖమ్మం, ప్రభాతవార్త

2లో...





# గంజాయితో.. పరేషాన్

**ఒడిస్సా టూ చర్ల అక్రమ రవాణా**

**గుట్టుచప్పుడు కాకుండా అమ్మకాలు**

**వ్యసనానికి బలవుతున్న యువత**

**అర్ధరాత్రి సమయంలో కాలేజీ, స్కూల్స్ అడ్డా..?**

**నిఘా పెడితే నిగ్గుతేలనున్న నిజాలు**

**అక్రమ వ్యాపారం**

**పోలీసులు దృష్టి సారించాలి**

చర్ల, ప్రభాతవార్త :

యువత చెడు వ్యసనాలకు బలువుతున్నారు. ఇన్నాళ్ళు పట్టణ ప్రాంతాలకే పరిమితం అయిన గంజాయి మత్తు పల్లె ప్రాంతాలకూ విస్తరించింది. ఏజెన్సీ ప్రాంతంలో రోజురోజుకూ గంజాయి అక్రమ రవాణా చాప కింద నీరులా పాకుతుంది. గంజాయి వ్యాపారులు యువతనే ప్రధానంగా చేసుకుని తమ వ్యాపారాన్ని విస్తరిస్తున్నారు. గంజాయి సాగుకు ప్రధాన ప్రాంతమైన ఒడిస్సా రాష్ట్రంలోని మల్కాజ్‌గిరి శబరి అవతల పరిసర ప్రాంతాలలో విరివిగా సాగుచేస్తుంటారు. అక్కడ నుండే



2లో..



# అభయహస్తం డబ్బులేవీ!

**ఎనిమిదేళ్లుగా ప్రీమియం సొమ్ముకు మహిళల ఎదురు చూపు**

**పథకం రద్దుచేసిన ప్రభుత్వం**

**లబ్ధిదారుల డబ్బులు తిరిగి చెల్లించని వైనం**

2లో...

కరకగూడెం,ప్రభాతవార్తః

అభయహస్తం పథకం కింది చెల్లించిన ప్రీమియం డబ్బులు లబ్ధిదారులకు ఇంకా ఇవ్వడం లేదని మహిళలు ఎదురు చూస్తున్నారు. కరకగూడెం మండలంలో సుమారు 1688 మంది అభయహస్తం ప్రీమియం డబ్బులను చెల్లించి ఉన్నారు. ఇందులో అందరు సామన్య కుటంబాలకు చెందివారే, అభయహస్తం పథకాన్ని ప్రభుత్వం రద్దుచేసి 8 ఏళ్ల గడిచింది, ప్రీమియం రూపంలో ప్రజలు చెల్లించిన డబ్బును తిరిగి ఇస్తామని అప్పట్లో ప్రకటించింది. డబ్బు చెల్లించిన వారి వివరాలు కూడా సేకరించిన ప్రభుత్వం ఇప్పటికీ ఆ డబ్బును తిరిగి చెల్లించ లేదు. దీంతో ఆ డబ్బుకోసం మహిళా సంఘాల సభ్యులు ఎదురుచూపులు తప్పడం లేదు.

**ఆరేళ్లు పాటు ప్రీమియం చెల్లించారు.**

మహిళా సంఘాల సభ్యులకు మేలు చేయాలన్న ఉద్దేశంతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2009లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం అభయహస్తం పేరుతో భీమా పాలసీ పథకాన్ని



16లో..

## కంటి వెలుగు శిబిరాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

# బండ బాదుడు

**(మొదటి పేజీ తరువాయి..)**

ధరలు పెంచుతూ పోతుంటే రెక్కాడితే గానీ డొక్కాడని జనం జీవన పరిస్థితులు అధ్వాన్నంగా తయారయ్యాయి. ఒక వైపు నిత్యావసర వస్తువుల ధరలు, మరో వైపు పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెంపు సామాన్య ప్రజలపై మోయలేని భారం మోపుతున్నాయి. వెనుకటి రోజులు ప్రజలకు గుర్తుకు వస్తున్నాయి. గ్యాస్ ధరలు పెంచుతూ పోతుంటే చివరికి కట్టెల పొయ్యే నయమనే పరిస్థితికి వచ్చారు సామాన్య ప్రజానీకం. కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరల పెంపు విషయంలో నిర్లక్ష్య ధోరణిని వ్యక్తపరుస్తుందని పలు రాజకీయ పక్షాల నాయకులు, సామాన్య ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు. ఒకప్పుడు తక్కువ సంఖ్యలో ఉన్న గ్యాస్ కనెక్షన్‌లు నేడు లక్షల సంఖ్యకు చేరాయి. ప్రజల అవసరాలకు అనుగుణంగా గ్యాస్ కనెక్షన్‌లను తీసుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా ఉజ్వల గ్యాస్ యోజన పథకాన్ని ప్రవేశపెట్టి గ్రామీణ ప్రాంత ప్రజలకు గ్యాస్ కనెక్షన్‌లను ఉచితంగా అందజేసింది. దీంతో కనెక్షన్‌ల సంఖ్య పెరిగింది. నేటి కంప్యూటర్ యుగంలో మానవుల జీవనం యంత్రాలుగా మారడంతో సమయానుకూలంగా, పరిస్థితులకనుగుణంగా గ్యాస్ వాడక తప్పడం లేదు. కట్టెల పొయ్యిలు వాడే రోజులు కావు. కిరోసిన్ స్టవ్‌లు వాడాలంటే రేషన్ షాపుల ద్వారా కిరోసిన్ సరఫరా నిలిపివేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో తప్పనిసరిగా గ్యాస్‌ను వాడాల్సి వస్తుంది. అందుకే విరివిగా గ్యాస్ కనెక్షన్‌ల అవసరం పెరుగుతుంది. ప్రజల అవసరాలను గుర్తించి గ్యాస్ ధరలు పెంచుతూ పోతూ కేంద్ర ప్రభుత్వం పేదల ప్రజల నడ్డి విరుస్తుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం కొంత కాలంగా దశల వారీగా గ్యాస్ ధరలు పెంచడంతో రాజకీయ పక్షాలు, ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పెంచిన ధరలు తగ్గించాలని ఆందోళనలు చేస్తున్నారు. మహిళలు సైతం స్వచ్ఛంధంగా ముందుకు వచ్చి ఆందోళనలో పాల్గొంటున్నారు. సామాన్య ప్రజల ఆగ్రహం కట్టలు తెంచుకుంటుంది. గృహ అవసరాలకు సంబంధించిన 14.2 కెజిల సిలిండర్‌పై తాజాగా కేంద్ర ప్రభుత ్వం రూ. 50 పెంచగా వాణిజ్య అవసరాలకు ఉపయోగించే 19 కిలోల గ్యాస్ సిలిండర్ ధర రూ. 350.50 పెంచడంతో ప్రజలపై భారం పడింది. అంతే కాకుండా గ్యాస్‌పై సబ్సిడీలు ఎత్తివేయడంతో నగదు బదిలీ కూడా కొంత కాలంగా అందడం లేదని గ్యాస్ వినియోగదారులు అంటున్నారు. కుటుంబ అవసరాలకు అనుగుణంగా కొందరికి సింగిల్, మరికొందరికి డబుల్ సిలిండర్లు ఉన్నాయి. కుటుంబ అవసరాల ప్రకారం సింగిల్, డబుల్ సిలిండర్లను వినియోగదారులు తీసుకుంటున్నారు. వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరలు ఒక్కసారిగా రూ. 350లు పెంచడంతో హోటళ్ల నిర్వహణ భారం కానుంది. హోటళ్లలో అన్ని రకాల ఆహార పదార్థాలపై ధరలు పెరిగే అవకాశం లేకపోలేదు. వాణిజ్య సంస్థలను నిర్వహించే వారికి మరింత భారం పడనుంది. ఇప్పటికే హోటళ్లలో తినే ఆహార పదార్థాలకు జీఎస్టీ విధిస్తుండడంతో ప్రజలకు భారమైంది. ప్రస్తుతం గ్యాస్ సిలిండర్ ధరలు పెంచడంతో తిరిగి ఆహార పదార్థాల ధరలు పెరిగే అవకాశం లేకపోలేదు. మహిళలు సైతం ధరల పెంపుతో బెంబేలెత్తుతున్నారు. 2013-14 సంవత్సరంలో రూ. 400 ఉన్న గ్యాస్ సిలిండర్ ధర ప్రస్తుతం రూ. 1200 వరకు చేరడంతో వినియోగదారులు ఆవేదన చెందుతున్నారు. బిజెపి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తరువాత విపరీతంగా గ్యాస్ ధరలు పెంచి సామాన్య ప్రజలను కోలుకోకుండా చేసిందంటున్నారు. ఈ క్రమంలో అధికార బిఆర్ఎస్ ఆందోళనలకు పిలుపునిచ్చింది. కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలకు నిరసనగా నేడు రా ష్ట్ర వ్యాప్తంగా పట్టణ, మండల కేంద్రాల్లో నిరసనలు, ధర్నాలు, రాస్తారోకోలు చేయాలని బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కెటిఆర్ పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. ఈ మేరకు ఆయా మండల కేంద్రాల్లో గ్యాస్ ధరల పెంపుకు నిరసనగా బిఆర్ఎస్ నాయకులు ఆందోళనలు చేపట్టేందుకు సమాయాత్తం అవుతున్నారు. గురువారం పలుచోట్ల నిరసనలు తెలిపారు. మహిళలు సైతం ముందుకు వచ్చి నిరసనల్లో పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పెంచిన ధరలను తగ్గించేంత వరకు ఆందోళనలు చేపడతామని పలు రాజకీయ పక్షాల నాయకులు, మహిళలు హెచ్చరిస్తున్నారు.

# అభయహస్తం డబ్బులేవీ!

ప్రవేశ పెట్టింది. ఈ పథకం కింద 18 ఏళ్లు నిండిన మహిళ మొదలుకొని 58 ఏళ్లలోపు వారు అర్హులు వారంతా ఏటా రూ 385 చెప్పున ప్రీమియం చెల్లించేలా పథకాన్ని అమలులోకి తెచ్చింది ప్రీమియం చెల్లించిన మహిళకు 60 ఏళ్లు నిండన తర్వాత జీవించి ఉన్నంతకాలం ప్రతీ నెలరూ.500 పింఛన్ రూపంలో వస్తుంది. ఒక వేళ ఆమె చనిపోతే ఆమె కుటుంబానికి చెందినవారికి(నామినీకి) రూ.30 వేలు వచ్చేలా పథకం అమలు చూశారు. దీంతో మహిళలు ఆరేళ్ల పాటు ప్రీమియం చెల్లించారు..

### మండలంలో 1688 మంది సభ్యులు

కరకగూడెం మండలంలో సమారు 1688 మంది మహిళలు అభయహస్తం ప్రీమియం చేల్లించారు. అందులో ఎక్కువ మంది వృద్ధులే ఉన్నారు వారు కూలి పనికి కూడా వెళ్లలేని స్థిలో ఉన్నారు. ప్రభుత్వం స్పందించి అభయ హస్తం ప్రీమియం సోమ్ము చెల్లిస్తే తమ అవసరాలకు ఉపయేగా పడతాయని వేడుకుంటున్నారు..

### పథకాన్ని నిలిపివేసిన ప్రభుత్వం

2014లో రాష్ట్ర విభజన అనంతరం టీఆర్ఎస్(బీఆర్ఎస్)పార్టీ రాష్ట్రంలో అదికారంలోకి వచ్చింది ఈ పథకాన్ని నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. మహిళలు చెల్లించిన ప్రీమియం డబ్బులను తిరిగి వారికి చెల్లిస్తామని ప్రకటించింది. అందుకు సంబందించిన వివరాలను కూడా అధికారులు సేకరించింది. అయినా ఇప్పటి వరకు ఆయా మహిళలకు తాము చెల్లించిన ప్రీమియం సొమ్ము అంద లేదు..

### ఆదేశాలు రాలేదు

అభయ హస్తం పథకం కింద అబ్దిదారులు చెల్లించిన ప్రీమియం డబ్బులను తిరిగి చెల్లించాలని ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు రాలేదు అభయ హస్తం పథకంలో చేరిన వారందరికీ బ్యాంకు ఖాతాలు ఉన్నాయి. ప్రభుత్వం నుంచి ఆదేశాలు వస్తే వారి అకౌంట్లలో తిరిగి జమచేస్తాం మృతి చెందిన వారికి సంభదించిన నామినీల ఖాతాల్లో వేస్తాం త్రిగుణ ఐకేపీ ఏపీఎం కరకగూడెం..

# గంజాయితో పరేషాన్

**(మొదటి పేజీ తరువాయి..)**

ఇతర రాష్ట్రాలకు నిత్యం గుట్టుచప్పుడు కాకుండా సరఫరా అవుతుంది. అక్రమ వ్యాపారులు తమ మెదడుకు పదును పెట్టి దొడ్డి మార్గంలో గంజాయి రవాణా చేస్తుంటారు. ఈ అక్రమ రవాణా అడ్డుకట్ట వేసేందుకు నిఘాను తీవ్రతరం చేసిన క్రమంలో స్మగ్లర్లు అక్కడక్కడ పట్టుబడుతుండడం తరుచూ జరుగుతుంది. కాగా ఒడిస్సా ప్రాంతం నుండి ఏజెన్సీ ప్రాంతంలోని చర్ల, దుమ్ముగూడెం మండలాలతో పాటు ములుగు జిల్లా వెంకటాపురం, వాజేడు, ఏటూరునాగారం మండలాలకు గంజాయి అక్రమ రవాణా యద్దేశ్చగా సాగుతున్నట్లు సమాచారం.

ఒడిస్సా ప్రాంతం నుండి ఈ ప్రాంతానికి వలస వచ్చిన కొందరు వ్యాపారులు ఒడిస్సా ప్రాంతంలోని స్మగ్లర్‌లతో చేతులు కలిపి గుట్టుచప్పుడు కాకుండా వ్యాపారం సాగిస్తున్నట్లు తెలిసింది. మొదట కొద్దిపాటి పరిచయం ఉన్న వ్యక్తుల ద్వారా వ్యాపారాన్ని గుట్టుగా నడిపిన వ్యక్తులు నేడు కాలక్రమంలో వ్యాపారాన్ని విస్తరించినట్లు తెలిసింది. గంజాయి మత్తుకు బానిసలైన కొందరు యువతను ముగ్గులోకి దింపి వారి ద్వారా వ్యాపారాన్ని విస్తరిస్తున్నట్లు వినికిడి. ఈ ప్రాంతం నుండి ఉన్నత చదువులకు పట్టణ ప్రాంతాలకు వెళ్ళిన యువకులపై కూడా దృష్టి సారించి వ్యాపార కార్యకలాపాలు సాగిస్తున్నట్లు అనూమానాలు వ్యక్తం అవుతున్నాయి. మార్కెట్‌లో నిషేధిత గంజాయికి డిమాండ్ ఉండడంతో పాటు ఈజీ మనీకి అలవాటు పడిన కొందరు యువకులు అక్రమ మార్గాన్ని ఎంచుకున్నట్లు తెలుస్తుంది. ఒడిస్సా నుండి చింతూరు వయా లక్ష్మీపురం మీదుగా లక్ష్మీనగరంలోని ములకపాడు మీదుగా అర్ధరాత్రి గంజాయి అక్రమ రవాణా సాగుతుంది. పూర్తి అటవీ ప్రాంతం కావడంతో పాటు మావోయిస్టు ప్రాబల్యం ఉండడంతో రాత్రి సమయంలో పోలీసు నిఘా కొరవడంతో వ్యాపారానికి అడ్డు లేకుండా పోయింది. ఈ ప్రాంతం నుండి వెంకటాపురం, ఏటూరునాగారం, వరంగల్ మీదుగా హైద్రాబాద్ గంజాయి అక్రమ రవాణా సాగిస్తున్నారు ఈ అక్రమార్కులు

### -చర్లలో గుట్టుచప్పుడు కాకుండా అమ్మకాలు ..?

చర్ల పట్టణంలో గంజాయి అక్రమ వ్యాపారం గుట్టుచప్పుడు కాకుండా సాగుతుంది. ఒడిస్సా ప్రాంతం నుండి ఇక్కడకు వచ్చిన కొందరు వ్యాపారులు అక్రమ వ్యాపారానికి తెరలేపినట్లు తెలిసింది. ఆ ప్రాంతం నుండి ఇక్కడకు వలస వచ్చిన కొందరికి స్వతహాగా అలవాటు ఉండడంతో మొదటి తమ వ్యక్తిగత అవసరం కోసమే తెచ్చేవారని తెలసింది. తరువాత వ్యక్తిగత అవసరాన్ని అలవాటుగా చేసుకుని వ్యాపారినికి తెరలేపారు. లాభసాటిగా ఉండడంతో వ్యాపారాన్ని మరింత విస్తృత పరుస్తున్నారు. యువతనే ప్రదానంగా చేసుకుని ఈ ప్రాంతంలో మూడుపువ్వులు ఆరు కాయలుగా వ్యాపారం సాగుతుంది.

### -స్కూల్, కాలేజీ స్మశాన వాటికలే అడ్డా ..

చర్ల పట్టణ కేంద్రంలో పాటు పరిసర ప్రాంతంలోని స్కూల్ కాలేజీలే మత్తు పానియాలకు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారుతున్నాయి. రాత్రి సమయాలలో ఆయా ప్రాంతంలో అంధకారం అలుముకుని ఉంటుంది. దీంతో మందుబాబులకు మత్తుపానీయాలు స్వీకరించే యువతకు ప్రధాన కేంద్రాలుగా మారాయి. అర్ధరాత్రి సమయంలో యువత స్మశాన వాటిక పరిసర ప్రాంతంలోని అటవీ ప్రాంతానికి వెళ్ళి గంజాయి గుప్పుమనిపిస్తున్నారు. ఈ ప్రాంతం మావోయిస్టు ప్రభావిత ప్రాంతం కావడంతో పోలీసులు అర్ధరాత్రి సమయంలో బయటకు వెళ్లకూడదనే నిబంధనలు ఉండడంతో వీరి ఆగడాలకు అంతేలేకుండా పోతుంది. పోలీసులు ప్రధానంగా మావోయిస్టు కార్యకలాపాలపైనే దృష్టి సారించడం, ఇటువంటి వారిపై నిఘా పెట్టకపోవడంతో వీరికి వరంగా మారింది. ఉదయం పూట కాలేజీ స్కూల్ తెరవడానికి వచ్చే సరికి అక్కడక్కడ మందు బాటిల్స్, గంజాయి పీల్చిన సిగరేట్‌లు దర్శనం ఇస్తున్నాయని కొందరు ఉపాధ్యాయులు తమ స్నేహితులతో అన్నట్లు వినికిడి. గతంలో చర్ల కేంద్రంగా గంజాయి అమ్మకాలు గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్నాయని స్థానిక పోలీసులకు తెలియడంతో ఒడిస్సాకు చెందిన కొందరు వ్యాపారులను హెచ్చరించినట్లు విశ్వసనీయ సమాచారం. గంజాయి అమ్మినా అక్రమ రవాణా సాగించిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించి వదిలేసినట్లు తెలిసింది. ఈ వ్యవహారం సర్దుమణిగిందని భావించారు. కాగా ఇక్కడ ఉన్న ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా పోలీసుకు తమకే కేటాయించిన విధులకే సమయం సరిపోవడం లేదు. ఇదే అదునుగా భావించిన స్మగ్లర్‌లు తమ వ్యాపార కార్యకలాపాలకు మరింత పదును పెట్టి విస్తరించారు. చర్ల కేంద్రంగా గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న గంజాయిని నిఘా వ్యవస్థ దృష్టి సారించి గంజాయి అమ్మకాలకు కళ్ళెం వెయ్యటం పాటు యువతకు మత్తు పానీయాలు వాడకం వలన కలిగే దృష్ప్రభావాలపై నిపుణులతో అవగాహన కల్పించాలని పలువురు కోరుతున్నారు.

# తెలంగాణ సంక్షేమ పథకాలు దేశంలోనే నంబర్‌వన్

**- సీఎం కేసీఆర్ పేదల ఆపద్బాంధవుడు**

**- లాటరి పద్దతిలో లబ్దిదారులను ఎంపిక చేసిన ఎమ్మెల్యే వనమా**

కొత్తగూడెం మున్సిపాలిటీ, మార్చి 2 - ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశంలోనే నంబర్‌వన్ అని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. కొత్తగూడెం క్లబ్‌లో గురువారం సుమారు 700 మంది లబ్దిదారులకు డబుల్‌బెడ్‌రూం ఇళ్ల లాటరీ పద్దతిన ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మున్సిపాలిటీలోని అన్ని వార్డులకు చెందిన లబ్దిదారుల్లో తొలి విడతగా 700 మందికి ఇళ్లు కేటాయించామని, మిగిలిన వారికి రెండో విడతలో ఇళ్లు కేటాయిస్తామన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశంలోనే నంబర్‌వన్‌గా నిలుస్తున్నాయని, ఏ రాష్ట్రంలో ఇంత పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు అమలులో లేవని అన్నారు. నా తుదిశ్వాస ఉన్నంత వరకు ప్రజలకు సేవ చేయడమే నా లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘవేందర్‌రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, తహసీల్దార్ రామకృష్ణ, డీఎస్పీ అబ్దుల్ రెహమాన్, 36 వార్డుల కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆదివాసీల గుడిసెలు కూల్చడం అన్యాయం

**-ఏవీఎస్పీ ఉపాధ్యక్షుడు సోయం కామరాజు**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

నివసించడానికి నిలువ నీడ లేక అల్లాడుతున్న ఆదివాసీలు నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేసుకుంటే ప్రభుత్వ యంత్రాంగం, రెవెన్యూ, పోలీసులు కుమ్మక్కై అక్రమంగా గుడిసెలు కూల్చడం అన్యాయమని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోయం కామరాజు విమర్శించారు. భద్రాచలంలోని పూర్తిగా ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న ఆదివాసీలకు హక్కులు కల్పించడంలో అధికారులు విఫలమయ్యారని రాత్రి సమయంలో నిద్రిస్తున్న ఆదివాసీల గుడిసెలను కూల్చడం హేయమైన చర్యగా ఆయన అభివర్ణించారు. ఏజెన్సీ ప్రాంతంలో బహుళ అంతస్తులు నిర్మిస్తున్న వారిపై చర్యలు తీసుకోకుండా ఏజెన్సీలో హక్కులు కలిగి ఉన్న గిరిజనులపై చర్యలు తీసుకోవడం ఏమిటని ఆయన అధికారులను ప్రశ్నించారు.

### -ఆదివాసీలపై అరెస్టులపై ఖండన

భద్రాచలంలోని ఇంటి స్థలాల కోసం గుడిసెలు వేసుకుని నివాసిస్తున్న ఆదివాసీల గుడిసెలను తొలగించి అర్ధరాత్రి అరెస్టులు చేయడాన్ని ఏవీఎస్పీ డివిజన్ అధ్యక్షుడు సోందె మల్లుదొర గురువారం ఒక ప్రకటనలో ఖండించారు. ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీల అభివృద్ధికి ఎన్ని చట్టాలు ఉన్నా ఆదివాసీలకు ఉపయోగపడడం లేదని, సెంటు భూమి కూడా లేని ఆదివాసీలు గుడిసెలు నిర్మించుకుంటే అట్టి గుడిసెలను తొలగించడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఏజెన్సీ ఉన్నతాధికారి అయిన ఐటిడిఏ పీవో ఈ దుర్మార్గంపై స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు.

## లక్ష్మీ తిరుపతమ్మ, గోపయ్యస్వామి, అంకమ్మ విగ్రహ ప్రతిష్ట వేడుకలకు సర్వం సిద్ధం

కామేపల్లి, మార్చి 2 ప్రభాతవార్త : కామేపల్లి మండలం తాళ్లగూడెం గ్రామంలో దేవాలయ కమిటి ఆధ్వర్యంలో గురువారం గ్రామ పురవీధుల్లో వైభవంగా గ్రామోత్సవం నిర్వహించారు. శుక్రవారం ఉదయం 9.49నిమి షాలకు లక్ష్మీ తిరుపతమ్మ, గోపయ్యస్వామి, అంకమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంను నిర్వహిస్తున్న నేపధ్యంలో సాంప్రదాయ బద్ధంగా భక్తి శ్రద్ధలతో ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు, మహిళలుఆనందోత్సహంతో నృత్యాలు చేశారు. దీంతో గ్రామంలో పండుగ వాతావరణంతోపాటు కోలహలం నెలకొంది. తొలుత జలాభిషేకం, బలిహరణ, ప్రత్యేక పూజ, కుంకుమ పూజ, హోమం ఘనంగా



నిర్వహించారు. దంపతుల వారీగా గ్రామస్తులు హాజరై హోమం పూజలు నిర్వహించారు. వేద పండితులు జలగం బార్గవ అవధాని, వేదుల రామకృష్ణ శర్మ, తుంగతుర్తి వీరభద్ర ప్రసాద్ శర్మ, దేవాలయ కమిటి సభ్యులు, భక్తులు, గ్రామస్తులు విరివిగా పాల్గొన్నారు. విగ్రహ ప్రతిష్ట అనంతరం లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వామివారికి శాంతి కళ్యాణ మహోత్సవం, మహా



అన్నదానం నిర్వహించనున్నట్లు నిర్వహకులు తెలిపారు. భక్తులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను ఇప్పటికే పూర్తి చేసినట్లు వెల్లడించారు.

## కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యం

**నాసిరకం మెటీరియల్ వాడుతున్న వైనం**

**పట్టుమని 10కాలలైనా ఉంటుందో...? ఉండదో...? తెలియని అయోమయం**

**పూర్తి స్థాయిలో క్షీణించిన అదికారుల పర్యవేక్షణ**







చింతకాని, మార్చి 2, ప్రభాతవార్త : విద్యార్థులకు నాణ్యమైన విద్య, దశలవారీగా డిజిటల్ విద్యా విధానాన్ని ప్రవేశపెట్టి విద్యార్థుల సామర్ధ్యాన్ని మెరుగుపరిచేందుకు రాష్ట్రంలో ప్లాగ్ షిప్ కార్యక్రమం చేపట్టి ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మన ఊరు – మన బడి పథకానికి కాంట్రాక్టర్లు తూట్లు పొడుస్తూ సర్కార్ సంకల్పమును నిర్వీర్యం చేస్తున్నారు. రాజుల సొమ్ము రాళ్ళపాలైనట్లు ప్రభుత్వ ఖజానాను కొల్లగొదుతున్న దుస్థితి నెలకొంది. ఏ మాత్రం నాణ్యత లేకుండా నాసిరకమైన మెటీరియల్ వాడుతూ పనులను ముగిస్తూ చేతులు దులుపుకుంటున్న పరిస్థితి ఇదేమిటనే స్థానికులు ప్రశ్నిస్తే సదర కాంట్రాక్టర్లు పట్టించుకోకుండా మేమయు చేసేది ఇంతే... మీరు ఏం చేసుకుంటారో.. చేసుకోండనే కోణంలో వ్యవహరిస్తున్న తీరు పలువురిని ఆవేదనకు గురి చేస్తుంది. వివరాల్లోకి వెళితే.... మండలంలోని 11 పంచాయితీలలో 4జిల్లా పరిషత్ 12ప్రాథమిక పాఠశాలలు మొత్తంగా 16పాఠశాలలో మన ఊరు – మన బడి పథకం అమలు చేశారు. ఈ పథకం యొక్క ఉద్దేశ్యం పాఠశాలలో ఉన్నటువంటి ప్రహరీగోడలు, వంటగదులు, నీటి సౌకర్యం ఉండే విధంగా టాయిలెట్స్ నిర్మాణం, నశిథిలమైన గదులలో కొత్త తరగతుల గదులు, గ్రీన్ చాక్ బోర్డులు, వంటివి నిర్మాణాలు చేపట్టాలని, వీటి పనులను నిర్మించేందుకు ప్రభుత్వం రూ. లక్షల్లో బడ్జెట్ విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఇట్టి పనులను ఆయా పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్లు ఆయా గ్రామాల సర్పంచులు పనులు నిర్వహణ చూసుకునే బాధ్యత వారిది కానీ ఉపాధ్యాయులు, కాంట్రాక్టర్లు అవతారం ఎత్తి బినామీగా ఎస్ఎంసి, సర్పంచులు ఏర్పాటు చేసుకొని ఈ పనులు మొత్తాన్ని తూతూ మంత్రంగా మసి బూసి మారేడు కాయ చేస్తూ చేతులు దులుపుకుంటున్నారు. మన సూరు మన జేబుల్లోకి రూ. లక్షలంటూ రూ. కోట్లు దుర్వినియోగం చేయటమే కాకుండా నిట్ట నిలువునా ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నారు. పందిళ్ళపల్లి , కొదుమూరు రామకృష్ణాపురం, నాగులవంచ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఓ ఉపాధ్యాయుడు తన సమీప తనయుడని కాంట్రాక్టర్గా తీసుకొని పూర్తిస్థాయి నాసిరకమైన మెటీరియల్ వాడటమే కాకుండా కనీసం నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదని వాపోతున్నారు. ఆయా పాఠశాలలో నిర్మించిన డైనింగ్ హాల్లో ఏకంగా మట్టి మీదనే మోటు బండలు వేసిన సందర్భాలు లేకపోలేదు. డైనింగ్ హాల్లో మార్బుల్ వాడాల్సిన పరిస్థితి కానీ అదేమీ వాడకుండానే మోటు బండలతో మటిప్ప మీదనే పరుస్తూ పని అయిపోయిందని భావంతో చేతులు దులుపుకుంటున్నారు. అంతే కాకుండా ఎక్కువ మొత్తంలో నాణ్యతలేని సిమెంట్, ఇటుకలను వాడుతూ పట్టుకుంటేనే పగిలిపోయే పరిస్థితి నెలకొంది. ఇలాంటి దౌర్భాగ్య స్థితిలో మన ఊరు మన బడి పనులు చేపట్టటం కాంట్రాక్టర్లకు ఇష్టారాజ్యం వ్యవహరించడంతో పలువురు స్థానికులు మండిపడుతున్నారు. ఇదేమిటని ఎవరైనా ప్రశ్నిస్తే వారిపై చిందులు వేస్తూ పైన పెద్ద నాయకులతో పైరవులు చేపిస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారని వారు తెలిపారు. ఏది ఏమైనప్పటికిని మన ఊరు మన బడి అనే ప్రభుత్వ సంకల్పానికి కలంకంగా కాంట్రాక్టర్లు మారారనేది బహు స్పష్టంగా అర్థం అవుతుంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వాటి సంబంధిత కాంట్రాక్టర్పై చర్యలు తీసుకొని నాణ్యమైన పనులు చేపట్టాలని పలువురు ముక్తకంఠంతో కోరుతున్నారు. వివారించి చర్యలు తీసుకుంటాం... మన ఊరు మన బడి పథకం పనుల్లో రూ. లక్షలు దుర్వినియోగం చేస్తూ కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఈ డబ్ల్యు ఐడీసీఈఈ నాగేశమని వార్త వివరణ కోరగా.... నాణ్యత ప్రమాణాలతో కూడిన పనులు చేపించాలని ఎవరైనా నాసిరకంగా పనులు చేసే విచారించి వారిపై తగు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

## నేరాలు-దారుణాలు

### నిలిచిపోయిన మత్స్యకారుల శిక్షణ



వైరా, మార్చి02,ప్రభాతవార్త: వైరా మత్స్య పారిశ్రామిక కేంద్రం పరిధిలోని మత్స్య కార్మికులకు శిక్షణ ఇచ్చే కార్యక్రమాన్ని మత్స్యశాఖ ఏడి ఆంజనేయశర్మ గురువారం ఏర్పాటుచేశారు. ఈ క్రమంలో మత్స్య శిక్షణలో పాల్గొనేందుకు మత్స్యకారులు కొణిజర్ల, సింగరాయపాలెం వద్ద నుండి వైరా చెరువుకు చేరుకున్నారు. శిక్షణకు సర్వం సిద్ధమైన సమయంలో మరో గంట వ్యవధిలో మత్స్య కార్మికుల శిక్షణ ప్రారంభమవుతుందనుకున్న సమయంలో ఏడి ఆంజనేయశర్మ మత్స్య కార్మికులకు ఫోన్‌చేసి శిక్షణ వాయిదా వేయడం జరిగిందని తెలిపారు. ఎమ్మెల్యే రాములునాయక్ ఆదేశాల మేరకు మత్స్యశాఖ ఏడి ఆంజనేయశర్మ మత్స్య కార్మికుల శిక్షణా కార్యక్రమాన్ని వాయిదా వేయడం జరిగిందని తెలిపారు. శిక్షణ వాయిదా వేయడం పలు విమర్శలకు తావిస్తుంది. ప్రతి సంవత్సరం వైరా రిజర్వాయర్ నందు మత్స్య కార్మికులకు శిక్షణ తరగతులను నిర్వహిస్తూ ఉంటారు. అందులో భాగంగా గురువారం నిర్వహించే శిక్షనా తరగతులను అన్ని ఏర్పాట్లు చేసుకోమని చెప్పిన మత్స్యశాఖ ఏడి తానే స్వయంగా ఫోన్ చేసి ఎమ్మెల్యే రాములునాయక్ త్వరలోనే ప్రారంభిస్తారని చెప్పడం రాజకీయంగా పలు విమర్శలకు తావిస్తుంది. ఏదీ ఏమైనప్పటికీ మత్స్య కార్మికుల శిక్షణ విషయంలో రాజకీయ రంగు పులుకుపోవడం ఇప్పుదు చర్చాంశనీయంగా మారింది.

### ఇంటి పన్నులను చెల్లించండి... అభివృద్ధికి తోడ్పడండి

కామేపల్లి, మార్చి 2 ప్రభాతవార్త: కామేపల్లి మండలం పొన్నెకల్లు పంచాయతీలో ఇంటి పన్నులను గురువారం వసూలు చేశారు. పంచాయతీ కార్యదర్శి భూక్య వెంకటేష్, పంచాయతీ సిబ్బంది ఇంటింటికి వెళ్లి ఇంటి పన్నులను వసూలు చేశారు. ఇంటి పన్నులను, బకాయిలను గ్రామస్తులు చెల్లించి సహకరించాలని కార్యదర్శి వెంకటేష్ ఈ సందర్భంగా కోరారు. లక్ష్య సాధనకు కృషి చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది నూకల రమేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

### ముత్తయ్య మృతదేహానికి నివాళ్లు

కామేపల్లి, మార్చి 2 ప్రభాతవార్త : కామేపల్లి మండల బిఆర్ఎస్ ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు గుండ్ల రవిబాబు తండ్రి గుండ్ల ముత్తయ్య పార్థివ దేహానికి గురువారం ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ హరిసింగ్ నాయక్, మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ అంతోటి అచ్చయ్య, కొత్తలింగాల ఆలయ కమిటి చైర్మన్ మల్లెంపాటి శ్రీనివాసరావు, జాస్తిపల్లి ఉపసర్పంచ్ బత్తుల పుల్లయ్య, ఎంపీటీసీ మల్లెంపాటి నర్సిం హరావు, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆడెపు బిక్షపతి, బొడ్డు లక్ష్మీనా రాయణ, గోపి సత్యనారాయణ, ఆదూరి ప్రసాద్, కామేపల్లి గ్రామ అధ్యక్షులు కన్నమాల రాంబాబు, కామేపల్లి సోషల్ మీడియా ఇంచార్జి గండమాల చందులు నివాళులర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.


IN THE COURT OF THE HON'BLE V ADDL. JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT, AT : L.B. NAGAR
O.S. No. 130 of 2023
Smt. Anumasu Shailaja & others ...Plaintiffs
AND
Mandal Revenue Officer & All concerned ...Defendants
To
All Concerned
NOTICE
[illegible]
Sd/- SANTHOSH MANNE
Advocate


### బీజేపీ విజయం పట్ల వెంకట్‌నారాయణ హర్షం

కామేపల్లి, మార్చి 2 ప్రభాతవార్త : ఈశాన్య రాష్ట్రాల్లో బీజేపీ ఘన విజయం సాధించడం పట్ల ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల వెంకట్ నారాయణ గురువారం హర్షం వ్యక్తం చేశారు. ప్రతిష్టాత్మకంగా జరిగిన 3 ఈశాన్య రాష్ట్రాల ఎన్నికల్లో బీజేపీ అఖండ విజయం రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ విజయానికి చిహ్నం అని అన్నారు. అయోధ్య నుండి ఆగర్తల వరకు, ఇస్తాంబల్ నుండి ఇస్లామాబాద్ వరకు అందరి నోట ప్రధాని నరేంద్ర మోదీ పేరు మార్మోగిపోతుందని అన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో సైతం బీజేపీ ప్రభుత్వం రాబోతుందని ధీమాను వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ, కమ్యూనిస్టు పార్టీలు బీజేపీ హవా ముందు కొట్టుకుపోయా యని, దేశంలో వాటికి భవిష్యత్ లేదని తెలిపారు. త్వరలో తెలంగాణలో కుటుంబ పాలన పోయిన బీజేపీ హయాంలో రామరాజ్యం ఏర్పడిపోతుందని స్పష్టం చేశారు.

### బీజేపీ శ్రేణుల విజయోత్సవం

మధిర, మార్చి 2, ప్రభాతవార్త :



3రాష్ట్రాల ఎన్నికల ఫలితాలలో బీజేపీ విజయం సాధించిన సందర్భంగా గురువారం మధిర బీజేపీ శ్రేణులు పార్టీ ఆఫీసు ముందు బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచి సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ ఆఫీసులో నాయకులు సమక్షంలోయ మధిర నియోజకవర్గం బీజేపీ సోషల్ మీడియా కన్వీనర్గా ముప్పాళ శివరామకృష్ణను నియమించి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర కార్యదర్శి పెరుమాళ్ళపల్లి విజయరాజు, జిల్లా కార్యదర్శి చిలువేరు సాంబశివరావు, జిల్లా అధికార ప్రతినిధి, రామిశెట్టి నాగేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు పాపట్ల రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు కుంచం కృష్ణారావు, మర్శకట్ల స్వర్ణకర్, కనపర్తి ప్రకాష్, ఉపాధ్యక్షులు, పెరుమాళ్ళపల్లి మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.




## సారపాకలో భారీగా గంజాయి పట్టివేత

*సారపాక ప్రభాతవార్త:*



బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాకలో గురువారం భారీగా గంజాయి పట్టుపడింది. ఇందుకు సంబంధించిన వివరాలను పాల్వంచ సీఐ నాగరాజు, బూర్గంపహాడ్ ఎస్ఐ పి.సంతోష్‌లు గురువారం విలేకరులకు తెలిపారు. సారపాకలో ఎస్ఐ సంతోష్ తన సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో భద్రాచలం నుంచి పాల్వంచ వైపునకు వెళ్తున్న ఐషర్ వ్యాన్ పోలీసులను చూసి ఆపకుండా వెళ్తుండగా వెంబడించిన ఐటీసీ స్కూల్ దగ్గర పట్టుకున్నారు. వ్యానును తనిఖీ చేయగా ఒక ప్రత్యేక డాన ఏర్పాటు చేసుకుని దానిలో పది బస్తాలలో 196,7(96 ప్యాకెట్లు) కేజీల గంజాయిని గుర్తించారు. గంజాయి విలువ రూ.3,93,24,000 ఉంటుందని తెలిపారు. పట్టుబడిన వ్యక్తులు మహారాష్ట్రలోని చాలిస్గాన్ ప్రాంతానికి చెందిన లారీ డ్రైవర్ ఫారూఖ్ అల్తాఫ్ షేక్, దూలే ప్రాంతానికి చెందిన క్లీనర్ షేక్ ఖలీల్‌గా తెలుసుకున్నారు. వారిని విచారించగా అరకు ప్రాంతం నుంచి గంజాయి రవాణా చేస్తున్నట్లు అంగీకరించారు. ఆజాద్ అనే వ్యక్తి అరుకు పారెస్ట్‌లో గురు అనే వ్యక్తి నుండి గంజాయి తీసుకుని నాందేడకు తరలిస్తే రూ.10వేలు చెల్లిస్తానని తెలపడంతో గంజాయి రవాణాకు పాల్పడినట్లు నిందితులతో పాటు లారీ యాజమాని సయ్యద్ ఖదీర్‌పై కేసు నమోదు చేసినట్ల ఎస్ఐ సంతోష్ తెలిపారు. ఆజాద్, గురు, ఖదీత్ అనే వ్యక్తులు పరారీలో ఉన్నట్లు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో ఎస్ఐ సంతోష్‌తోపాటు అదనపు ఎస్ఐ శ్రీనివాసనాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

## బిజేపీ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్‌గా బోడ సత్యనారాయణ

*భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:*

భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులుగా ఎంతో కాలం నుంచి పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్నా ఒడ సత్యనారాయణని పార్టీ గుర్తించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సోషల్ మీడియా కన్వీనర్‌గా బాధ్యతలు గురువారం అప్పగించారు. ఈ సందర్భంగా బోడ సత్యనారయణ మాట్లాడుతూ.. నా మీద నమ్మకం ఉంచి భారతీయ జనతా పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సోషల్ మీడియా కన్వీనర్‌గా బాధ్యతలు అప్పగించిన జిల్లా అధ్యక్షులు కోనేరు చిన్నికి, నాకు సహకరించిన రాష్ట్ర కార్యదర్శి యడ్లపల్లి శ్రీనివాస్‌కి, మహబూబాబాద్ పార్లమెంటరీ కన్వీనర్ ముష్కు శ్రీనివాస్‌కి, కో కన్వీనర శ్రీనివాస చారికి, పార్టీ జిల్లా కమిటీ వారికి, భద్రాచలం మండల అధ్యక్షులు మునిశెట్టి రామ్మోహన్‌రావు, ప్రధాన కార్యదర్శి చెల్లుబోయిన వెంకన్న, భద్రాచల మండల కమిటీ వారికి నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటూ భారతీయ జనతా పార్టీ అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు, సమయం కేటాయించి పార్టీ చెప్పిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని, నా వంతు పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు.



## వలస గొత్తికోయ గ్రామం మానుగట్ట సందర్శన

**-మానుగట్టను సందర్శించిన మండల అధికారులు**

**-ఆదివాసీల సమస్యలు ఉన్నతాధికారుల దృష్టికి**

**-స్థానికంగా కొన్ని సమస్యలు పరిష్కరించిన అధికారులు**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*





భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ అనుదీప్ ఆదేశాల మేరకు ఛత్తీస్‌ఘడ్ సరిహద్దు దుమ్ముగూడెం మండలం కొత్తూరు గ్రామపంచాయతీ పరిధిలో వలస గొత్తికోయగ్రామమైన మానుగట్ట గ్రామాన్ని దుమ్ముగూడెం మండలం ఉన్నతాధికారుల బృందం, పలువురు ప్రజాప్రతినిదులు గురువారం సందర్శించి అక్కడ నివాసం ఉంటున్న ఆదివాసీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. దుమ్ముగూడెం ఎంపీడీవో చంద్రమౌళి, ఎంపీపీ రేసులక్ష్మి నేతృత్వంలో మానుగట్ట గ్రామంలో అక్కడ నివాసం ఉంటున్న వలస ఆదివాసీలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. విద్యుత్, రోడ్డు సదుపాయం, అంగన్‌వాడీ భవన నిర్మాణం, ఉపాధి హామీ పథకం నుండి చెరువు నిర్మాణం అవసరం ఉందని గ్రామస్తులు అధికారుల దృష్టికి తీసుకువెళ్ళారు. వారు తెలిపిన సమస్యలు విద్యుత్ లైన్ ఏర్పాటుకు అంచనా వ్యయం రూ.16లక్షలు, రోడ్డు నిర్మాణం 3.3 కిలోమీటర్లు అంచనా వ్యయం రూ.1.1కోట్లు, మూడు చేతి పంపుల నిర్మాణాల కొరకు అంచనా వ్యయం రూ.1.44 లక్షలు, ప్రాథమిక పాఠశాల కాంపౌండ్ వాల్, కిచెన్ షెడ్, నూతన అంగన్‌వాడీ భవనం, ప్రహరీ గోడ నిర్మాణం తదితర ప్రతిపాదనలను జిల్లా కలెక్టర్‌కు మండల అధికారుల బృందం పంపించారు. అలాగే స్థానికంగా మండల పరిధిలో తీసుకోవాల్సిన చర్యలపై ఆ గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ప్రాథమిక పాఠశాలలో తెలంగాణ గ్రామీణ క్రీడాప్రాంగణం ఏర్పాటు చేస్తామని, అంగన్‌వాడీ కేంద్రం పూరి గుడిసెలో ఉన్నందున గ్రామపంచాయతీ నిధుల నుండి సిమెంట్ రేకులతో నిర్మాణం చేయుటకు చిన్నపిల్లలకు కావాల్సిన ఆట వస్తువులను సమకూర్చుటకు పంచాయతీ నిధుల నుండి సమకూరుస్తామని అక్కడి ప్రజలకు తెలిపారు. ప్రతి నెల మొదటి వారంలో పర్ణశాల పీహెచ్‌సీ ఆధ్వర్యంలో హెల్త్‌క్యాంపు నిర్వహిస్తామని, గ్రామంలో ఉన్న 5 సౌర విద్యుత్ దీపాలలో రెండు పనిచేయకపోవడంతో వాటికి సంబంధించిన బ్యాటరీలను గ్రామపంచాయతీ నిధుల నుండి నిర్మిస్తామని, ఆసరా పెన్షన్‌లు, గ్రామంలో నలుగురికి అందుతుండగా ఇంకా 10 మంది అర్హులకు ఆసరా పెన్షన్ మంజూరు కొరకు ఉన్నతాధికారులకు పంపిస్తున్నట్లు గ్రామస్తులకు అధికారులు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామంలోని త్రాగునీరు, ప్రాథమిక విద్య, మంచినీటి బోరు, తదితర మౌళిక సదుపాయాల పనితీరుపై అధికారులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో ముత్యాలరావు, పర్ణశాల పీహెచ్‌సీ వైద్యాధికారి రేణుకారెడ్డి, సీడీపీవో సలోమి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ, పీఆర్‌ఏఈ, ఎలక్ట్రికల్ జేఈ, కేడిఎస్ సూపర్‌వైజర్‌లు, పలువురు ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్‌లు, ఎడ్యుకేషన్ శాఖ నుండి ఏజే ప్రభాకర్, గ్రామపంచాయతీ కార్యదర్శి పలువురు పాల్గొన్నారు.



## ఎంఎస్పి, ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం జయప్రదం చేయండి

**-అలవాల రాజా పెరియార్**

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:*



భద్రాచలంలోని జగదీష్ కాలనీ నందు పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి మహాజన సోషలిస్టు పార్టీ(ఎంఎస్‌పీ) నియోజకవర్గ కోఆర్డినేటర్ అలవాల రాజా పెరియర్ మాట్లాడుతూ.. బీజేపీ కేంద్రంలో అధికారంలోకి వచ్చి 8 ఏళ్ల నుండి ఎస్సీల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించకుండా మాదిగలను బిజెపి మోసం చేస్తున్నదని, అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో వర్గీకరణ చేస్తామని మాదిగలకు మాట ఇచ్చి తీర అధికారంలోకి వచ్చాక వర్గీకరణ బిల్లును పార్లమెర్‌లో ప్రవేశ పెట్టకుండా చట్టబద్ధత కల్పించకుండా బీజేపీ పార్టీ మాదిగలను మోసం చేస్తుందని అన్నారు. ఎంఎస్‌పీ, ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మహా జననేత మాన్యశ్రీ మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు మార్చి 15న జరుగు రాష్ట్ర రాజధాని హైదరాబాద్ దిగ్భందం విజయవంతం చెయడం కోసం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మాదిగల సంగ్రామ పాదయాత్ర సన్నాహక సమావేశం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. మార్చి 3న భద్రాచల పట్టణంలోని బాబు జగజీవన్‌రామ్ విజ్ఞాన వేదిక ప్రాంగణంలో నిర్వహించే జిల్లా సన్నాహక సమావేశానికి ముఖ్యఅతిధులుగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి(ఎంఆర్‌పీఎస్) జాతీయ అధికార ప్రతినిధి బొర్రా బిక్షపతి మాదిగ, మహాజన సోసలిస్ట్ పార్టీ ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ బచ్చలకూర వెంకటేశ్వర్లు హాజరవుతున్నారు. కావున భద్రాద్రి కొత్తగూడెం జిలాలన ఎంఎస్పి, ఎమ్మార్పీఎస్ మండల, జిల్లా ముఖ్య నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు కొప్పుల తిరుపతి, కొమ్మగిరి వెంకటేశ్వర్లు, కోట ప్రభాకర్, మేడ్చెర్ల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశానికి బిజేపీ పార్టీ ఎంతో అవసరం

**-జెట్టి వెంకటరాజు**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



భారతదేశాన్ని ప్రపంచ స్థాయిలో అగ్రగామిగా నిలబెట్టేందుకు భారతీయ జనతా పార్టీ పాత్ర ఎంతో ముఖ్యమని దళిత హిందూ మాలనాడు వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు, బిజేపీ ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి జెట్టి వెంకటరాజు అన్నారు. ఆ సంఘ సమావేశం మండల పరిధిలోని సీతారాంపురం గురువారం జరిగింది. ఈ సందర్భంగా జెట్టి వెంకటరాజు మాట్లాడుతూ .. దేశంలో దుష్టశక్తులు పెరిగి దేశాన్ని నాశనం చేయాలని చూస్తున్నారని, భారత సంస్కృతిని కాపాడేది ఒక్క బిజేపీ పార్టీనే అని అందుకు భారతీయులందరూ బిజేపీ వాధాన్ని సమర్ధించి దేశాన్ని కాపాడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సారంగి సాయికృష్ణ, కెల్లా వెంకటేష్, మంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఆళ్ళపాడులో రెండో విడత కంటివెలుగు ప్రారంభం





బోనకల్, మార్చి 2, ప్రభాతవార్త : పేదల కళ్ళల్లో ఆనందం నింపడం కోసమే కంటి వెలుగు పథకం ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్నట్లు జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు గురువారం పేర్కొన్నారు. బోనకల్ మండలం ఆళ్ళపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన 2వ విడత కంటి వెలుగు పథకాన్ని గ్రామ సర్పంచ్ మర్రి తిరుపతిరావుతో కలిసి ప్రారంభించారు. పేద కుటుంబాలకు అండగా నిలవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు అమలు చేస్తున్నట్లు తెలిపారు. కంటి వెలుగు శిబిరంలో వైద్యులు అందుబాటులో ఉండి పరీక్షలు చేసిన అనంతరం వారికి అవసరమైన కంటి అద్దాలను అందించడం జరుగుతోందని పేర్కొన్నారు. ప్రజలెవ్వరు కంటి సమస్యలతో బాధపడవద్దనే లక్ష్యంతో కంటి పరీక్షలు నిర్వహించి అద్దాలతో పాటుగా మందులు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. వేలాది కుటుంబాలకు అండగా మారిన బృహత్తర పథకం కంటి వెలుగు అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ముందు చూపుతో పేద కుటుంబాలకు భరోసా కలుగుతుందని స్పష్టం చేశారు. ఈ కంటి వెలుగును అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ ధరలు తగ్గాలంటే బీజేపీని ఓడించాలి: కాంగ్రెస్



ఎర్రుపాలెం, మార్చి 2, ప్రభాతవార్త : ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాలు, ప్రదర్శనలు గురువారం నిర్వహించారు. నేడు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం పేదలపై నిత్యావసర సరుకులు కొనలేని విధంగా పెంచి మోయలేని భారాన్ని వేశాయని, వంట గ్యాస్ ధరలు సామాన్యుడు కొనలేని పరిస్థితికి ఈ ప్రభుత్వాలు తెచ్చాయని, నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటాయని 8ఏళ్ళ ప్రభుత్వ హయాంలో ఇంతటి దుస్థితికి ఈ ప్రభుత్వాలు తెచ్చాయని తెలంగాణాలో సామాన్యుడు పరిస్థితి లేదన్నారు. పెరుగుతున్న నిత్యావసర ధరలు, గ్యాస్ ధరలు తగ్గాలంటే బీజేపీని ఓడించాలని, కాంగ్రెస్‌ను గెలిపించాలని ధరలు పెరుగుదలతో దేశ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. గ్యాస్ ధరలు పెంచి ప్రజలపై భారం మోపిన బీజేపీని ఓడిస్తేనే వాటి ధరలు తగ్గుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మధిర నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దేవరకొండ రాజీవ్‌గాంధీ, ఎర్రుపాలెం సొసైటీ వైస్ చైర్మన్ కడియం శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు, ఎసీ సెల్ అధ్యక్షులు బాణావత్ శ్రీను, దేవరకొండ అనిల్‌కుమార్, దేవరకొండ సుధాకర్, దేశపోగు రోశయ్య, దేవరకొండ చిన్న వెంకటేశ్వర్లు, నాయకులు పాల్గొన్నారు.

# మధిర మున్సిపాలిటీకి రూ. 30కోట్లు విడుదల

*- పనుల ప్రతిపాదనలను సిద్ధం చేయాలని కలెక్టర్‌కు ఆదేశాలు-సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపిన లింగాల*




మధిర, మార్చి 2, ప్రభాతవార్త : జిల్లాలోని మధిర మున్సిపాలిటీతో పాటు సత్తుపల్లి, వైరా మున్సిపాలిటీలకు రూ. 30కోట్ల చొప్పున నిధులను విడుదల చేస్తూ ప్రభుత్వం గురువారం జీవో విడుదల చేసింది. ఖమ్మం పట్టణంలో సమీకృత కలెక్టరేట్ భవన సముదాయాన్ని రెండో విడత కంటి వెలుగు ప్రోగ్రాంను ప్రారంభించిన సందర్భంగా టీఆర్ఎస్ ఆవిర్భావ సభలో ముఖ్యమంత్రి కేసీఆర్ జిల్లా సమగ్ర అభివృద్ధికి పట్టణాల అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తూ హామీ ఇవ్వడం తెలిసిందే. ఈ మేరకు ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్‌కు రూ. 50కోట్లు మధిర, వైరా, సత్తుపల్లి మున్సిపాలిటీలకు ఒక్కొక్క మున్సిపాలిటీకి రూ.ప 30కోట్లు చొప్పున రూ. 90కోట్లు విడుదల చేశారు. అలాగే జిల్లాలోని పెద్దతండా ఎదులాపురం, నేలకొండపల్లి, కల్లూరు, తల్లాడ మేజర్ పంచాయితీలకు ఒక్కొక్కదానికి రూ. 10కోట్లు చొప్పున అభివృద్ధి కోసం నిధులను విడుదల చేశారు. అలాగే 584 గ్రామ పంచాయితీలకు రూ. 10లక్షలు చొప్పున రూ. 58.40కోట్లు ప్రభుత్వం నిదులు మంజూరు చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు ఆయా మున్సిపాలిటీలు పంచాయితీలు కార్పొరేషన్‌లో నిర్ధేశిత అభివృద్ధి పథకాలకు సంబంధించి పనులను ప్రతిపాదనలను సిద్ధం చేయించాలని జీవోలో జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు మధిర మున్సిపాలీటీకి నిధులు విడుదల చేయడం పట్ల జిల్లా పరిషత్ చైర్మన్ మధిర నియోజకవర్గం టీఆర్ఎస్ ఇన్‌చార్జీ లింగాల కమల్‌రాజు, మధిర మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత జయకర్ సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. మధిర నియోజకవర్గం అభివృద్ధిపై ప్రత్యేకించి మున్సిపాలిటీపై ముఖ్యమంత్రితో పాటు మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ ప్రత్యేక దృష్టి సారించడం దీనికి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఎంపీ నామా నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధు తాము చేసిన ప్రతిపాదనలకు తోడ్పాటు అందించడంతో పాటు నిదుల మంజూరుకు కృషి చేయడం జరిగిందని, మనందరికి, వారందరికి మధిర ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు లింగాల పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం విడుదల చేస్తున్న నిధులతో మధిర పట్టణాన్ని మరీంత సుందరీకరణతో పాటు స్వచ్ఛ మధిర దిశగా ప్రజల మౌలిక అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టనున్నట్లు లింగాల తెలిపారు. మధిర మున్సిపాలిటీకి నిధులు మంజూరు కావడం పట్ల మున్సిపల్ పాలకవర్గం, కౌన్సిలర్లు మల్లాది వాసు, సవితలతో పాటు అదికారులు హర్షం వ్యక్తం చేశారు.

***- సీఎం రిలీఫన ఫండ్ చెక్కుల పంపిణీ***

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో గురువారం పంపిణీ చేశారు. రాష్ట్ర రవాణా శాక మాత్యులు పువ్వాడ అజయ్‌కుమార్ సిఫారసుతో జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమయల్‌రాజు చొరవతో మంజూరైన రూ. 2,63,500లక్షలు విలువ చేసే 7సీఎం రిలీఫన ఫండ్ చెక్కులను నేరుగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు టీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యుత్ ఉద్యోగుల పీఆర్సీని వెంటనే అమలు చేయాలి




మధిర, మార్చి 2, ప్రభాతవార్త : విద్యుత్ ఉద్యోగుల పీఆర్సీని వెంటనే అమలు చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర విద్యుత్ శాఖ జేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు నిరసన వ్యక్తం చేశారు. ఇప్పటికే కొనసాగుతున్న నిరసన కార్యక్రమాలలో భాగంగా గురువారం భోజన విరామం సమయంలో మధిర సబ్ డివిజన్ కార్యాలయ ప్రాంగణంలో విద్యుత్ శాఖ ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి ధర్నా కార్యక్రమం నిర్వహించారు. యాజమాన్యం గత సంవత్సరకాలంగా పీఆర్సీ కమిషన్ వేసి ఇంతవరకు దానిని అమలు చేయకపోవడంతో గత వారం రోజులుగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ శాకలో వివిధ కేటగిరిలో పనిచేయుచున్నటువంటి ఉద్యోగులందరూ సంయుక్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టినారు ఈ ధర్నా కార్యక్రమంలో అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్ సీహెచన ప్రభాకర్‌రావు, జేఏవోలు రవివర్మ, రాజేశ్వరి, చెరుపల్లి శ్రీధర్, 327యూనియన్ నాయకులు జి నర్సింహారెడ్డి, ఎం వెంకటేశ్వరరావు, 1104నాయకులు శ్యాంసుందర్, షేక్ బాబుసాహెబన, బాబు తదితర విద్యుత్ కార్మికులు, ఉద్యోగులందరూ పాల్గొన్నారు.




## వివాహ శుభకార్యాల్లో పాల్గొన్న మల్లు నందిని



బోనకల్, మార్చి 2, ప్రభాతవార్త : మండల పరిధిలోని రావినూతల గ్రామానికి చెందిన ఏసుపోగు ప్రభాకర్‌రావు, పూర్ణమ్మల తృతీయ కుమారుడు, యువజన కాంగ్రెస్ నాయకులు ఏసుపోగు హేమూన్ సోదరుడు "పాల్ నిరీక్షణ" వివాహ వేడుకకు సీఎల్పీ నాయకులు మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మా ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులను గురువారం ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కలకోట సొసైటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు, మధిర, బోనకల్ మండల ఎస్సీ నాయకులు దారా బాలరాజు, మారుపల్లి ప్రేమ్‌కుమార్, మండల సీనియర్ నాయకులు చేబ్రోలు వెంకటేశ్వర్లు, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు భానోత్ శ్రీనివాసరావు, రావినూతల గ్రామశాఖ అధ్యక్షుడు వట్టికొండ కృష్ణయ్య, చేబ్రోలు మల్లికార్జునరావు, జోనబోయిన గోవిందు, కొమ్మినేని భూషయ్య, శ్రీపాటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## రెండోసారి మండల కన్వీనర్‌గా ఎన్నికైన రావుట్ల



బోనకల్, మార్చి 2, ప్రభాతవార్త : మండల పరిధిలోని రావినూతల గ్రామానికి చెందిన రావుట్ల సత్యనారాయణ తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్‌గా వరుసగా 2వ సారి గురువారం ఎన్నికైయ్యారు. ఈ సందర్భంగా ఇప్పటివరకు మండల అధ్యక్షుడుగా కొనసాగిన రావుట్ల, ఇటీవల నూతనంగా రాష్ట్ర అధ్యక్షుడుగా ఎన్నికైన కాసాని జానేశ్వర్ అన్ని జిల్లాల కమిటీలను రద్దు చేసి మండలాలకు కన్వీనర్‌లను నియోజకవర్గాలకు కో ఆర్డినేటర్‌లను జిల్లా స్థాయిలో అబ్జర్వర్‌లను నియమించిన నేపథ్యంలో బోనకల్ మండల కన్వీనర్‌గా తిరిగి రావుట్ల ఎన్నికైయ్యారు. ఈ సందర్భంగా రావుట్ల సత్యనారాయణ మాట్లాడుతూ.... తనకు మరొకసారి కన్వీనర్‌గా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్‌కు ఖమ్మం జిల్లా పార్లమెంటరీ అబ్జర్వర్ రూరపాటి వెంకటేశ్వర్లుకు, మధిర నియోజకవర్గం కోఆర్డినేటర్ డా॥ రామనాథంకు జిల్లా నాయకులకు, మండల నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం 1982 సంవత్సరం పార్టీ స్థాపించిన నాటి నుండి పార్టీలో కొనసాగితూ, నిబద్ధతో పనిచేస్తూ, క్రమశిక్షణ గల నాయకుడిగా, మండలంలో పార్టీని, అభివృద్ధి పథంలో నడిపిస్తూ, పార్టీ చేపట్టి కార్యక్రమాల్లో ఖమ్మం జిల్లాలో బోనకల్ మండలాన్ని ప్రథమ స్థానంలో నిలుస్తూ, పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, ప్రరజా నాయకుడిగా పేరు తెచ్చుకున్న రావుట్లకు మరొకసారి కన్వీనర్‌గా అవకాశం ఇచ్చినందుకు పార్టీ కార్యకర్తలు, నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

## ఉచిత నట్టల నివారణ కార్యక్రమం



బోనకల్, మార్చి 2, ప్రభాతవార్త : ఆళ్ళపాడు గ్రామంలో గొర్రెలు, మేకలకు ఉచిత నట్టల నివారణ కార్యక్రమం గురువారం ఆళ్ళపాడు గ్రామంలో గొర్రెలు, మేకలకు ఉచిత నట్టల నివారణ మందులు త్రాగించడం గ్రామ సర్పంచ్ మర్రి తిరుపతిరావు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యాదవ సోదరులు మర్రి నాగేశ్వరరావు, మర్రి రామారావు, పదిలం నర్సింహారావు, దొంతేబోయిన సురేష్, పశువైద్య సిబ్బంది లైవ్‌స్టాక్ అసిస్టెంట్ నాగేంద్రకుమార్, , శ్రీకాంత్, గ్రామ గోపాలమిత్ర అశోక్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




# గోదాం వద్ద పటిష్ట నిఘా కొనసాగించాలి: కలెక్టర్

*కొత్తగూడెం, మార్చి 2 - ప్రభాతవార్త:*

ఎన్నికల గోదాం వద్ద పటిష్ట నిఘా కొనసాగించాలని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అన్నారు. గురువారం పాత కలెక్టరేట్ ప్రాంగణంలోని వీవీ ప్యాట్, ఈవీఎం గోడౌన్‌ను తనిఖీ చేశారు. ఈ తనిఖీ సందర్భంగా గోదాం సీలు, సీసీ కెమేరాలు చూశారు. గోదాం రిజిష్టర్‌లో సంతకం చేశారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతీ మూడు నెలలకు ఒకసారి ఈవీఎం గోదాంకు రక్షణ ఏర్పాట్లను తనిఖీ చేసి నివేదిక పంపనున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్



సురేష్‌కుమార్, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## పెంచిన వంటగ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి

*జూలూరుపాడు, మార్చి 2 - ప్రభాతవార్త:*



కేంద్ర ప్రభుత్వం పెంచిన వంటగ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని కోరుతూ సీపీఎంఎల్ ప్రజాపంథా పార్టీ ఆధ్వర్యంలో జూలూరుపాడు మండలం వీరభద్రాపురం గ్రామంలో కట్టెలపొయ్యి మీద వంట పెట్టి వంటావార్పు కార్యక్రమం చేపట్టారు. జూలూరుపాడు, సుజాతనగర్ సంయుక్త మండలాల కార్యదర్శి బానోత్ ధర్మ పాల్గొని మాట్లాడుతూ... కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలు విపీరతంగా పెంచి పేదలపై భారం మోపిందని, చెప్పిన మాటను బీజేపీ ప్రభుత్వం తప్పిందని అన్నారు. కేంద్రం కుట్రలను ప్రజలు తిప్పికొట్టాలన్నారు. వెంటనే గ్యాస్ ధరలను తగ్గించాలన్నారు. ఈకార్యక్రమంలో కంగాల వెంకటమ్మ, లింగాల లక్ష్మీ, పుష్ప, లక్ష్మీ, నాగమణిలు పాల్గొన్నారు.

## డబుల్‌బెడ్‌రూం లబ్దిదారుల ఎంపికలో పెద్ద ఎత్తున అవకతవకలు

**- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**

*కొత్తగూడెం, మార్చి 2 - ప్రభాతవార్త:*



జిల్లా కేంద్రంలో డబుల్‌బెడ్‌రూం ఇండ్ల లబ్దిదారుల ఎంపికలో పెద్ద ఎత్తున అవకతవకలు చోటు చేసుకున్నాయని, అధికార పార్టీ నేతలు అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. గురువారం జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... బుధవారం సాయంత్రం అధికార పార్టీ నేతలకు జాబితా రావడం ఆ వెనువెంటనే వసూళ్ల పర్వం కొనసాగిందని, ఒక్కొక్కరి వదనద రూ.50 వేల నుంచి లక్ష రూపాయల వరకు వసూళ్లు చేసినట్లు ఆరోపించారు. అసలు నిర్మాణం పూర్తికాని ఇళ్లకు లబ్దిదారులకు ఎంపిక చేయడం ఏంటని ప్రశ్నించారు. ఈ సమావేశంలో బీఎస్పీ నల్లగట్ల రఘు, తుమ్మ వంశీ, ముఖేష్ జాదవ్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## డబుల్‌బెడ్‌రూం విషయంలో పారదర్శకంగా వ్యవహరించాలి : ఎడవల్లి

*కొత్తగూడెం, మార్చి 2 - ప్రభాతవార్త:*



నియోజకవర్గంలో అర్హులైన ప్రతీ ఒక్కరికీ డబుల్‌బెడ్‌రూం ఇండ్లు ఇవ్వాలని టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పారదర్శ కంగా వ్యవహరించకుండా అధికార పార్టీ ఎమ్మెల్యే కనుసన్నల్లోనే నడుస్తుందని, డ్రా సిస్టం పెట్టి ఎవరిని మోసం చేస్తున్నారని అన్నారు. ఇల్లు ఉన్న వారికి మళ్లీ డ్రాలో ఇల్లు రావడం అసలు ఇల్లు లేని వారికి మొండి చేయి చూపడం ఏంటని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ దీన్ని చూస్తూ ఊరుకోదని, పేదలకు అసలు ఇళ్ల లేని వారికి ఖచ్చితంగా డబుల్‌బెడ్‌రూం ఇళ్లు ఇచ్చి తీరాలని డిమాండ్ చేశారు.

## అర్హులందరికీ డబుల్‌బెడ్‌రూం ఇండ్లు మంజూరు చేయాలి

*కొత్తగూడెం, మార్చి 2 - ప్రభాతవార్త:*




అర్హులైన పేదలందరికీ డబుల్‌బెడ్‌రూం ఇండ్లు మంజూరు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా డిమాండ్ చేశారు. స్థానిక శేషగిరి భవన్‌లో గురువారం జరిగిన కొత్తగూడెం పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కొత్తగూడెం పట్టణ పరిధిలోని సుమారు ఆరు వేల మంది ఇండ్లు లేని పేదలు ఉన్నారని, పలుమార్లు పేదల నుంచి ధరఖాస్తులు స్వీకరించిన అధికారులు స్క్రీనింగ్ పేరుతో ధరఖాస్తులను బుట్టదాఖలు చేశారన్నారు. ఇండ్ల నిర్మాణం పూర్తి కానప్పటికీ హడావుడిగా సర్వేలు నిర్వహించి అర్హుల జాబితాను సిద్ధం చేశారని, హడావుడి ప్రక్రియలో అర్హులకు అన్యాయంజరిగిన పరిస్థితులు ఉన్నాయన్నారు. కవలం 684 మందిని మాత్రమే లాటరీ పద్దతిలో ఎంపిక చేశారని, మిగిలిన అర్హులను నిరాశకు గురిచేశారన్నారు. ధరఖాస్తులందరికీ డబుల్‌బెడ్‌రూం ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. ఈ సమావేశంలో శ్రీనివాస్‌రెడినడ, కంచర్ల జమలయ్య, కందుల భాస్కర్, రమణమూర్తి, మహిళా సమాఖ్య నాయకులు మున్నా లక్ష్మీకుమారి, పద్మజ పాల్గొన్నారు.

## మహిళా ఉద్యోగులకు ఆటల పోటీలు

*కొత్తగూడెం, మార్చి 2 - ప్రభాతవార్త:*

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సింగరేణి కార్పోరేట్ ఏరియాలోని మహిళా ఉద్యోగులు, అసంఘటిత, అప్రంటీస్ ఉద్యోగులకు గురువారం ఆటల పోటీలు నిర్వహించారు. డీజీఎం పర్సనల్ వెల్ఫేర్ కే.శ్రీనివాసరావు, ఉమెన్స్ సెల్ సభ్యులు సుమలత పాల్గొని ఆటల పోటీలు ప్రారంభించారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు. అత్యధిక సంఖ్యలో మహిళా ఉదోనయగులు, అప్రంటీస్ ఉదోనయగులు ఈ పోటీల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేనేజర్ ఐటీ కిరణ్మయి, శివకుమార్, విజయకుమారి, శైలజ, రమా, జీబీ అరుణ కుమారి, సుమలత, ఉషా, కేవీ రమణ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

*కొత్తగూడెం టౌన్, మార్చి 2 - ప్రభాతవార్త:*



గ్రామ పంచాయతీల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ అన్నారు. స్థానిక లక్ష్మీదేవిపల్లి మండలం అశోక్‌నగర్ పంచాయతీలో హాత్‌సే హాత్ అభియాన్ జోడో యాత్రను ఆయన నిర్వహించారు. కేసీఆర్ నీవు ఎన్నిక కుట్రలు పన్నినా రేవంత్‌రెడినడ యాత్ర ఆపలేవని, కాంగ్రెస్ పార్టీ గెలుపుకు ఎదురు లేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వానికి నూకలు చెల్లిపోయాయని అన్నారు. ప్రజలకు కాంగ్రెస్ పార్టీ కరపత్రాలను పంచారు. ఈ కార్యక్రమంలో బొమ్మిడి మల్లికార్జున్, ఆంతోటి పాల్, కొప్పుల రమేష్, కళ్లేపల్లి రాజా, రాజ్యలక్ష్మీ, అక్బర్, ఫైజుద్దీన్, చంద్రగిరి సత్యనారాయణ, రాం నాయక్, భూక్యా శ్రీనివాస్, శనగ లక్ష్మణ్, థామస్, మొద్దు శ్రీనివాస్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.



## పేద, మధ్య తరగతి ప్రజలను దోచుకుంటున్న కేంద్రం

**- మోడీ హఠావ్... దేశ్‌కి బచావో : ఎమ్మెల్యే వనమా**

*కొత్తగూడెం, మార్చి 2 - ప్రభాతవార్త:*




పేద మధ్య తరగతి ప్రజలను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దోచుకుంటోందని, మోడీ హటావో... దేశ్‌కో బచావో అని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. గ్యాస్ దర పెంపును నిరసనగా ఎమ్మెల్యే ఆధ్వర్యంలో బీజేపీ కేంద్ర ప్రభుత్వ వ్యతిరేకంగా భారీ రానయలీ, ధర్నా, దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘవేందర్‌రావు, జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, మున్సిపల్ చైర్మన్ కాపు సీతాలక్ష్మీ, ఎంపీపీలు భూక్యా విజయలక్ష్మీ, సోనా, ఏఎంసీ చైర్మన్ భూక్యా రాంబాబు, ఆత్మకమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, సొసైటీ చైర్మన్ మండె వీరహన్మంతరావు, ఉర్దూఘర్ కమిటీ చైర్మన్ అన్వర్‌పాషా, బీఆర్ఎెస్ నాయకులు రజాక్, కాసుల వెంకట్, కొట్టి వెంకటేశ్వర్లు, ఎండీ ఉమర్, బీమా శ్రీధర్, రావి రాంబాబు, మసూద్, యూసుఫ్, టీబీజీకేఎస్ నాయకులు కాపు కృష్ణ, కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, కో ఆప్షన్ సభ్యులు, సర్పంచ్‌లు, డైరెక్టర్లు, మండల కమిటీ సభునయలు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా రెక్కల రామక్క జాతర

-రెక్కల రామక్క దేవుడిని దర్శించుకున్న రేగా, పొదెం వీరయ్య, జడ్పీ చైర్మన్



*ఆళ్లపల్లి ప్రభాతవార్త:* అంగరంగ వైభవంగా మండల పరిధిలోని మర్కోడు పంచాయతీలోని పెద్దూరు గ్రామంలో అతిపెద్ద జాతరగా రెక్కల రామక్క జాతర ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి కొమరం వంశీయులు పూర్వకాలం నుండి పూర్వీకులు




రెక్కల జాతరను జరుపుకుంటూ ఇప్పుడున్న కొమరం వారి విలవలపు రెక్కల రామక్క దేవుడుని కొరం వారు అతిపెద్ద పండుగగా మండలంలో ఘనంగా మారుమోగే విధంగా అంగరంగ వైభవంగా చేస్తున్నారు. గురువారం పాండవుల గుట్ట నుండి ఉన్నదేవతలను ఆయల పూజారులు వడ్డెలు గిరిజన నృత్యాలతో డోలు సప్పులతో ఎదురుకోలు వేడుకలు నిర్వహించారు. వనదేవతలను పెద్దలపై కొలువుతీర్చారు. ఎదురుకోలు సమయంలో శివశక్తులు పూనకాలు డోలు కబ్బాలతో జాతర ప్రాంగణం మారుమోగింది. తెల్లవారుజామున జరిగే కళ్యాణాన్ని తిలకించేందుకు వరంగల్ జయశంకర్ భూపాలపెల్లి, ఖమ్మం, కొత్తగూడెం జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పోటెత్తారు. రెక్కల రామక దేవుడిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విఫ్ రేగా కాంతారావు, భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య, మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, వనదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారతీయ ఆదివాసీ రాష్ట్ర అధ్యక్షులు కొమరం లక్ష్మీనారాయణ, మణుగూరు డిఎస్పి రాఘవేంద్రరావు, టేకులపల్లి సిఐ ఇంద్రసేనారెడ్డి, ఆళ్లపల్లి అరుణ్, ఏఎస్ఐ వెంకటరెడ్డి, పిఎస్ వై శ్రీను, జెడ్పిటిసి కొమరం హనుమంతు, కొమరం సత్యనారాయణ, కొమరం వెంకన్న, కొమరం వంశీయులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలించిన కలెక్టర్

*సుజాతనగర్, మార్చి 2 - ప్రభాతవార్త:*



మండలంలోని వేపలగడ్డలో సుజాతనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని గురువారం జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కంటి వెలుగు శిబిరాన్ని పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. శిబిరాలకు వచ్చే ప్రజలకు కంటి పరీక్షల్లో నిర్వహించి వారికి కావాల్సిన కళ్లద్దాలు అందజేయాలని చెప్పారు. కంటి వెలుగు కార్యక్రమానికి వస్తున్న ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని చెప్పారు. డీఎంహెచ్ వో శిరీష, తహసీల్దార్ సునీల్ రెడినడ, ఎంపీడీవో వెంకటలక్ష్మీ, ఎంపీవో ఖాన్, పంచాయతీ కార్యదర్శి నరేందర్, సర్పంచ్ సీకా కృష్ణవేణి పాల్గొన్నారు.

## అనారోగ్యంతో హెడ్ కానిస్టేబుల్ మృతి

*సుజాతనగర్, మార్చి 2 - ప్రభాతవార్త:*



స్థానిక పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న తుర్రం ముత్తయ్య (55) గుండె పోటుతో మరణించాడు . గత కొంత కాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ హైదరాబాద్‌లోని కేర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. గత రాత్రి గుండెపోటుతో మృతి చెందాడు. అక్కడ నుంచి మృతదేహాన్ని సుజాతనగర్‌లోని ఆయన స్వగృహానికి తరలించారు. జిల్లా ఎస్పీ వినీత్ ఆదేశాల మేరకు డీఎస్పీ అబ్దుల్ రెహమాన్, ఉమ్మడి ఖమ్మం జిల్లా పోలీసు సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్‌లు దాహన సంస్కారాల నిమిత్తం రూ.20 వేలు అందించారు. శాఖా పరంగా అందాల్సిన అన్ని బెనిఫిట్స్ అందజేస్తామని అన్నారు. నివాళులర్పించిన వారిలో సీఐ రమాకాంత్, ఎస్సై తిరుపతిరావు, కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్సై రాజేందర్, ఏఎస్సై సత్యం, సిబ్బంది ఉన్నారు.

## ఆదిమ ఆదివాసీ సంక్షేమ పరిరక్షణ జిల్లా అధ్యక్షుడిపై దాడి

*పాల్వంచ, మార్చి 2 - ప్రభాతవార్త:*



జిల్లాలోని ములకలపల్లి మండలం సీతారాంపురం, సోయగంగుల కాలనీలో ఉన్న ప్రభుత్వ భూమి 241 సర్వే నంబర్‌లోని సుమారు 2 వేల మంది ఆదివాసులు సుమారు ఆరు నెలలుగా నివసిస్తు ఉండగా కొంత కాలం నుంచి సమీర్, అతని సోదరులు ఆ భూమిపై వివాదం చేస్తున్నారు. దీనిపై హక్కులు తమవేనంటూ పలుమార్లు దాడులకు దిగారు. గత రాత్రి 11 గంటలకు కొందరు అక్కడ నివసిస్తున్న వారిపై దాడికి పాల్పడి ఆడవారిపై విచక్షణ రహితంగా అత్యాచారానికి పాల్పడి వెళ్లగొట్టడానికి ప్రయత్నించారు. ఇందులో భాగంగా గురువారం ఉదయం పాల్వంచ పట్టణ ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొంది అనంతరం ములకలపల్లి పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు చేసేం దుకు వెళుతన్న సమయంలో దుండులు ఆదిమ ఆదివాసీ నాయకుడు ముక్తేశ్వరరావుపై దాడి చేశారు. సీతారాంపురం మొర్రేడు వాగు బ్రిడ్జిపై నుంచి కిందికి పడేశారు. అదృష్టవశాత్తు ప్రాణాపాయ స్థితి నుంచి బయటపడ్డాడు. ముక్తేశ్వరరావును వెంటనే పాల్వంచ పట్టణ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. గిరిజన సంఘాల నాయకులు ఈ దాడిని ఖండించారు. వెంటనే సమీర్‌పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు.

## దళిత జర్నలిస్టు ఫోరం జిల్లా కమిటీ నియామకం

*కొత్తగూడెం టౌన్, మార్చి 2 - ప్రభాతవార్త:*



దళిత జర్నలిస్టు ఫోరం జిల్లా కమిటీని నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు కాశపోగు జాన్, డేవిడ్‌లు గురువారం తెలిపారు. జిల్లా అధ్యక్షుడిగా కాకటి బాబు, ఉపాధ్యక్షుడిగా కనుకు రమేష్, శ్యాంలను నియమించారు. జిల్లాలో ఉన్న దళిత జర్నలిస్టులను ఏకతాటిపైకి తేవడానికి కృషి చేయాలని వారు కోరారు. నూతన బాధ్యతలు చేపట్టిన కాకటిబాబు మాట్లాడుతూ... తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందుకు రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.




## విద్యానగర్‌లో గర్భిణీలకు సీమంతాలు

*మంచుపల్లి, మార్చి 2 - ప్రభాతవార్త:*



మండలంలోని విద్యానగర్ కాలనీ పంచాయతీ, నందాతండా పంచాయతీల్లో కంటి వెలుగు శిబిరాలను పరిశీలించేందుకు వచ్చిన కలెక్టర్ అనుదీప్ గర్భిణీల సీమంతంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిబ్బందితో మాట్లాడారు. ఎంపీపీ బాదావత్ శాంతి, సర్పంచ్ బానోత్ గోవిందు, మాలోత్ లక్ష్మీ, తహసీల్దార్ కృష్ణప్రసాద్, ఎంపీడీవో రమేష్, ఎంపీవో సత్యనారాయణ, ఆరిఫ్‌ఖాన్, వాసిరెడ్డి మురళి, కుమారస్వామి, సెక్రటరీ రవి, బాబురావు, వార్డెమెంబర్‌లు పాల్గొన్నారు.

## పలు పాఠశాలలను సందర్శించిన జిల్లా రాష్ట్ర అధికారులు

*జూలూరుపాడు, మార్చి 2 - ప్రభాతవార్త:*




జూలూరుపాడు మండలంలోని ప్రాథమిక, ఉన్నత, కేజీబీవీ పాఠశాలలను గురువారం రాష్ట్ర జిల్లా అధికారులు ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమంపై విద్యార్థుల ప్రగతిని పరిశీలించారు. గుండెపుడి, వెంగన్నపాలెం, ప్రాథమిక పాఠశాలలు, జూలూరుపాడు, నర్సాపురం ఉన్నత పాఠశాలలు, కేజీబీవీలను సందర్శించారు. మండల వ్యాప్తంగా పాఠశాలల్లో విద్యార్థులు ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమంపై విద్యార్థుల నుంచి సామర్థ్యాలు సాధించడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. వారి వెంట మండల నోడల్ అధికారి బాలాజీ, ఎంఈవో వెంకట్, రాష్ట్ర విద్యాశాఖ ఎఫ్ఎల్ఎన్ కన్వీనర్ వెంకటరెడ్డి, ఖమ్మం డైట్ లెక్చరర్ బాలమురళీకృష్ణ, వెంకటేశ్వర్లు ఉన్నారు.

## పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలి

*సుజాతనగర్, మార్చి 2 - ప్రభాతవార్త:*

కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని సీపీఎం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. సీపీఎం జిల్లా నాయకుడు వీర్ల రమేష్ ఆధ్వర్యంలో సుజాతనగర్ మండల కేంద్రంలో గ్యాస్ బండతో నిరసన తెలిపారు. అనంతరం సీపీఎం జిల్లా నాయకులు మాట్లాడుతూ... 2014లో గ్యాస్ బండ ధర రూ.400 ఉండేదని, మోదీ ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నో సార్లు గ్యాస్ ధరలు పెంచి ఈ రోజున రూ.1200 చేసిందని అన్నారు. మోదీ ప్రభుత్వం వచ్చిన తర్వాత పెట్రోల్, డీజిల్ గ్యాస్ ధరలు పెంచిందని, దీనివల్ల సామాన్య ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే ఈ ధరలను తగ్గించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గండమాల భాస్కర్‌రావు, మద్దెల శ్రీలక్ష్మీ, వీర్ల ముత్తయ్య, నాగరాజు, మంచాల రాణి, శ్రీనివాసరావు, మామిడి వినోద్, దాసరి శివప్ర పాల్గొన్నారు.



# అభయహస్తం డబ్బులేవీ!

ఎనిమిదేళ్లుగా ప్రీమియం

సొమ్ముకు మహిళల

ఎదురు చూపు

పథకం రద్దుచేసిన ప్రభుత్వం

లబ్ధిదారుల డబ్బులు తిరిగి

చెల్లించని వైనం



కరకగూడెం,ప్రభాతవార్త: అభయహస్తం పథకం కింది చెల్లించిన ప్రీమియం డబ్బులు లబ్ధిదారులకు ఇంకా ఇవ్వడం లేదని మహిళలు ఎదురు చూస్తున్నారు.కరకగూడెం మండలంలో సుమారు 1688 మంది అభయహస్తం ప్రీమియం డబ్బులను చెల్లించి ఉన్నారు.ఇందులో అందరు సామన్య కుటంబాలకు చెందినవారే,అభయహస్తం పథకాన్ని ప్రభుత్వం రద్దుచేసి 8 ఏళ్లు గడిచింది,ప్రీమియం రూపంలో ప్రజలు చెల్లించిన డబ్బును తిరిగి ఇస్తామని అప్పట్లో ప్రకటించింది.డబ్బు చెల్లించిన వారి వివరాలు కూడా సేకరించిన ప్రభుత్వం ఇప్పటికీ ఆ డబ్బును తిరిగి చెల్లించ లేదు. దీంతో ఆ డబ్బుకోసం మహిళాసంఘాల సభ్యులు ఎదురుచూపులు తప్పడం లేదు..

**ఆరేళ్ల పాటు ప్రీమియం చెల్లించారు.**

హహిళా సంఘాల సభ్యులకు మేలు చేయాలన్న ఉద్దేశంతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2009లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం అభయహస్తం పేరుతో భీమా పాలసీ పథకాన్ని ప్రవేశ పెట్టింది.ఈ పథకం కింద 18 ఏళ్ల నిండిన మహిళ మొదలుకొని 58 ఏళ్లలోపు వారు అర్హులు వారంతా ఏటా రూ 385 చెప్పున ప్రీమియం చెల్లించేలా పథకాన్ని అమలులోకి తెచ్చింది ప్రీమియం చెల్లించిన మహిళకు 60 ఏళ్ల నిండన తర్వాత జీవించి ఉన్నంతకాలం ప్రతీ నెలరూ.500 పింఛన్ రూపంలో వస్తుంది.ఒక వేళ ఆమె చనిపోతే ఆమె కుటుంబానికి చెందినవారికి(నామినీకి) రూ.30 వేలు వచ్చేలా పథకం అమలు చూశారు.దీంతో మహిళలు ఆరేళ్ల పాటు ప్రీమియం చెల్లించారు..

**మండలంలో 1688 మంది సభ్యులు**

కరకగూడెం మండలంలో సమారు 1688 మంది మహిళలు అభయహస్తం ప్రీమియం చేల్లించారు.అందులో ఎక్కువ మంది వృద్ధులే ఉన్నారు వారు కూలి పనికి కూడా వెళ్లలేని స్థితిలో ఉన్నారు. ప్రభుత్వం స్పందించి అభయ హస్తం ప్రీమియం సోమ్ము చెల్లిస్తే తమ అవసరాలకు ఉపయోగా పడతాయని వేడుకుంటున్నారు..

**పథకాన్ని నిలిపివేసిన ప్రభుత్వం**

2014లో రాష్ట్ర విభజన అనంతరం టీఆర్ఎస్(బీఆర్ఎస్)పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చింది ఈ పథకాన్ని నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది.మహిళలు చెల్లించిన ప్రీమియం డబ్బులను తిరిగి వారికి చెల్లిస్తామని ప్రకటించింది.అందుకు సంబందించిన వివరాలను కూడా అధికారులు సేకరించింది.అయినా ఇప్పటి వరకు ఆయా మహిళలకు తాము చెల్లించిన ప్రీమియం సొమ్ము అంద లేదు..

**ఆదేశాలు రాలేదు**

**త్రిగుణ ఐకేపీ ఏపీఎం కరకగూడెం..**

అభయ హస్తం పథకం కింద అబ్ధిదారులు చెల్లించిన ప్రీమియం డబ్బులను తిరిగి చెల్లించాలని ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు రాలేదు అభయ హస్తం పథకంలో చేరిన వారందరికీ బ్యాంకు



ఖాతాలు ఉన్నాయి. ప్రభు త్వం నుంచి ఆదేశాలు వస్తే వారి అకౌంట్లలో తిరిగి జమచేస్తాం మృతి చెందిన వారికి సంభదించిన నామినీల ఖాతాల్లో వేస్తాం .

# పంతులమ్మకు షోకాజ్ నోటీసు జారీ

- గతంలో కూడా షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు ఆరోపణలు

- షోకాజ్‌తోనే సరిపెడతారా... లేక పంతులమ్మను పంపిస్తారా.?



చంద్రుగొండ, మార్చి 2 - ప్రభాతవార్త: చంద్రుగొండ మండలం దామరచర్ల ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న టీచర్ నీలావతిపై విద్యార్థులను ఇంటికి పంపించి విందు భోజనానికి వెళ్లిన ఘటన వార్త పత్రికలో శీర్శికపై మండల విద్యాధికారి సత్యనారాయణ స్పందించారు. చంద్రుగొండ కాంప్లెక్స్ హెచ్ఎం ఆనంద్‌కుమార్‌తో నీలావతికి గురువారం షోకాజ్ నోటీసు ఇచ్చినట్లు ఎంఈవో సత్యనారాయణ తెలిపారు. ఇదిలా ఉండగా ఇదే పంతులమ్మకు గతంలో కూడా షోకాజ్ నోటీసులు ఇచ్చినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అప్పట్లో జిల్లా విద్యాధికారి సైతం పంతులమ్మ ప్రవర్తన మార్చుకోవాలని సూచించిన తనను మాత్రం తన పద్ధతి మార్చుకోక పోగా తను ఇష్టం వచ్చినట్లుగా పాఠశాల విధులు నిర్వహిస్తుననట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఎవరెవరో చెప్పినట్లుగా పేరుకు మాత్రమే నలగామ రాజు పెత్తనం అంతా నాగమ్మదే అన్నట్లుగా ఆ పాఠశాల హెచ్ఎంగా శ్రీరాములు కాగా పెత్తనం అంతా పంతులమ్మదే కావడంతో ఈసారి ఈ పాఠశాల ఉపాధ్యాయులకు సరిపోతుంది. అందుకు ఉదాహరణ పాఠశాల హెచ్ఎం శ్రీరాములు టీసీ క్లాస్‌కు వెళ్లగా పంతులమ్మ విద్యార్థులను ఇంటికి పంపించి విందు భోజనానికి వెళ్లిన తీరు చూస్తే కళ్లకు కట్టినట్లుగా ఆ పాఠశాలలో పెత్తనం ఎవరిది నడుస్తుందో కనిపిస్తుంది. ఇదిలా ఉండగా ఇలాంటి పంతులమ్మని విధుల నుంచి తొలగించాలని తల్లిదండ్రులతో పాటు రాజకీయ నాయకులు డిమాండ్ చేశారు. పంతులమ్మపై మరికొన్ని ఆసక్తికర ఆరోపణలు మండలంలో వినబడుతున్నాయి. అదే పాఠశాలలో పనిచేస్తున్న తోటి ఉపాధ్యాయులతో పాటు మండలంలో పలువురి వద్ద చిటీ పాటలు నడుపుతున్నట్లు సమాచారం. అదే కాక పంతులమ్మ పని పక్కనపెట్టి పక్కన ఉన్న ప్రభుత్వ భూములను క్రయ విక్రయాలు చేస్తూ బాగానే వెనకేసినట్లుగా తెలుస్తుంది. ఇప్పటికే పదుల సంఖ్యలో ప్రభుత్వ భూమిని అతి తక్కువ ధరలకు దళితుల నుంచి కొనుగోలు చేసి ఉమ్మడి జిల్లాలో పలువురికి అమ్మినట్లు పలువురు బహిరంగంగానే ఆరోపణలు చేస్తున్నారు. ఇలాంటి పంతులమ్మను షోకాజ్ నోటీసులతో సరిపెడతారా లేక విధుల నుంచి తొలగిస్తారో వేచి చూడాలా మరి జిల్లా ఉన్నతాధికారులు పంతులమ్మని కనీసం ఆ పాఠశాల నుంచి అయినా పంపిస్తారా ఆశిద్దాం.

**- పంతులమ్మని వెంటనే విధుల నుంచి తొలగించాలి : బహుజన్ ముక్తి పార్టీ ఉమ్మడి జిల్లా నాయకులు నాగేశ్వరరావు**

గురువారం వార్త పత్రికలో వచ్చిన శీర్షికకు స్పందిస్తూ విద్యార్థులను ఇంటికి పంపించి విందు భోజనానికి వెళ్లిన టీచర్‌ను వెంటనే విధుల నుంచి తొలగించాలి ఆయన డిమాండ్ చేశారు. ఇలాంటి టీచర్ ఉండటం వల్ల మిగిలిన వారు కూడా చెడనడ పేరు వస్తుందని అన్నారు. లక్షల రూపాయలు జీతాలు తీసుకుంటూ విద్యార్థులకు విద్యను నేర్పమంటే



విద్యార్థులు ఇంటికి పంపించి ఆమె విందు భోజనానికి వెళ్లడం దురదృష్టకరమన్నారు. వెంటనే పంతులమ్మని ఇంటికి పంపించాలని డిమాండ్ చేశారు.

## వైద్యవిద్యార్థిని ప్రీతి మృతికి నిరసనగా కొవ్వొత్తుల ప్రదర్శన

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి2 :



సింగరేణి ఎస్టీ ఎంప్లాయిస్, భరోసా వెల్ఫేర్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం మణుగూరు ఏరియా పీవీకాలనీలో వైద్యవిద్యార్థిని ప్రీతి మృతికి నిరసనగా కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాలోత్ రాముడు, స్వరూపారాణి, లింగబాబు, సతీష్‌కుమార్, రాందాస్, తస్లీమ్, దశరథం, కృష్ణ, వీరన్న, రాములు, జగన్‌నాయక్, ఎం.సంజీవరావు, ఎండీ.అమీరుద్దీన్, షాబుద్దీన్, ప్రవీణ్, బాషా, అనిల్‌కుమార్, దీపక్, శేఖర్, ముజాఫర్, తిరుపతి, జహీర్‌ఖాన్, ఉపేందర్, యాకూబ్‌పాషా, తులసీ, అజీజ్, లక్ష్మీనారాయణ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచలో హాత్‌సే హాత్ జోడో యాత్ర

పాల్వంచ, మార్చి 2 - ప్రభాతవార్త:



పాల్వంచ పట్టణంలోని నవభారత్ గాంధీనగర్‌లో టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ హాత్ సే హాత్ జోడో కార్యక్రమాన్ని నిర్వహించారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వాలను ప్రజలను మోసం చేస్తున్నాయని అన్నారు. రాహుల్‌గాంధీ యాత్రకు కొనసాగింపుగా నియోజకవర్గంలో తాము యాత్ర చేస్తున్నామని, ప్రజలను ఇంటింటికి వెళ్లి కలుసుకొని వారి సమస్యలను అడిగి తెలుసుకుంటున్నామన్నారు. ఈ యాత్రలో ప్రజలు చెప్పున్న కష్టాలను చూసి ఆశ్చర్యంగా ఉందని, ప్రభుత్వాలు చెప్పిన్న విధంగా ప్రజలకు సంక్షేమ పథకాలు అందడం లేదన్నారు. నూకల రంగారావు, జలీల్, బాలు నాయక్, చారీ, రాము నాయక్, బాలు నాయక్, పైడిపల్లి మనోహర్‌రావు, వీరయ్య చౌదరి, బత్తుల వెంకటేశ్వరరావు, గోలియా, ఖాజామియా, కుమార్, యమ్మున భానుతేజ పాల్గొన్నారు.

## యువత క్రీడల్లో రాణించాలి

**-పర్ణశాల సర్పంచ్ తెల్లం వరలక్ష్మి**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : ఏజెన్సీలోని యువత క్రీడల్లో రాణించాలని పర్ణశాల గ్రామపంచాయతీ గ్రామపంచాయతీ సర్పంచ్ తెల్లం వరలక్ష్మి అన్నారు. పంచాయతీ పరిధిలోని గోవిందాపురం గ్రామంలో క్రికెట్ క్రీడపై మక్కువ కలిగిన యువకులు క్రికెట్ ఆడుటకు సరైన బ్యాట్‌లు లేకపోవడంతో గుర్తించిన పర్ణశాల సర్పంచ్ గురువారం గ్రామంలోని యువతకు మూడు క్రికెట్ బ్యాట్‌లను అందించారు. యువజన నాయకులు తెల్లం హరికృష్ణ ఆధ్వర్యంలో యువకులకు ఈ బ్యాట్‌లను అందించారు. ఈ కార్యక్రమంలో యువకులు కొమరం గజేందర్, కుర్సం సమ్మయ్య, బాలకృష్ణ అరవింద్, నరేష్, నగేష్, రాము, అశోక్ పాల్గొన్నారు.



# నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన పోలీస్ కమిషనర్



**ఖమ్మం కార్పొరేషన్, మార్చి 2, ప్రభాతవార్త :**
నూతన సంవత్సరం హోంగార్డు అసోసియేషన్ ఆద్వర్యంలో రూపొందించిన 2023 క్యాలెండర్‌ను పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమం సందర్భంగా అసోసియేషన్ ను అభినందిస్తూ. హోంగార్డు సిబ్బంది సంక్షేమం సంబంధించిన ఆంశలను చర్చించారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలా, ఆర్డర్ సుభాష్ చంద్ర బోస్, ఆర్ఐ శ్రీశైలం సీఐ సతీష్, హోంగార్డు అసోసియేషన్ అధ్యక్షుడు మహ్మద్ రఫీ, ఉపాధ్యాక్షుడు బంక శ్రీను, నీరజ, కంపెనీ కమాండర్ ఈ వేంకటేశ్వర్లు, రహీమ్, వెంకన్న, డి రవి, రమేష్ పాల్గొన్నారు.

# సిపిఐ ఆధ్వర్యంలో పెరిగిన గ్యాస్ ధరలపై నిరసన కార్యక్రమం

**సారపాక ప్రభాతవార్త:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం సారపాకలో కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని, సామాన్యులు గ్యాస్ కొనలేక కట్టెల పోయిపై వంటపెట్టి నల్ల రిబ్బన్లు పెట్టుకుని నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని నిర్దేశించి మండల కార్యరద్శి మువ్వా వెంకటేశ్వరావు, లడ్డ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం మోడీ ప్రధాని అయినప్పటి నుండి ఇప్పటివరకు గ్యాస్ ధర విపరీతంగా పెంచి పేద సామాన్యులకు మోయలేని భారం వేశారు. మోడీ పరిపాలనలో పేదల సంఖ్య మరింత పెరిగిపోయిందని, అలాగే అదానిఅద్వానీ లాంటి వాళ్లకు మేలు చేస్తున్నారని అన్నారు. పెద్దపెద్ద ప్రభుత్వ సంస్థలను



కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టి మొత్తం ప్రైవేటుపరం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమితి సభ్యులు పేరాల శ్రీనివాసరావు, అలవాల సీత రామరెడ్డి, సుబ్బారెడ్డి, జహీర్, కాటూరు రాము, బీమా బాలకృష్ణ, మేకల రాంబాబు, శంకర్‌రెడ్డి, మహిళా సంఘం నాయకురాలు నిర్మల పిచ్చమ్మ జానకి తదితరులు పాల్గొన్నారు.

# అల్లాడి పాపరాజు మృతి బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటు



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**
దుమ్ముగూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అల్లాడి పాపరాజు (60) అకాల మృతి పార్టీకి తీరని లోటని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అన్నె సత్యనారాయణమూర్తి అన్నారు. దుమ్ముగూడెంలో జరిగిన అల్లాడి పాపరాజు దశదినకర్మకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు హాజరై పాపరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి సానుభూతిని, సంతాపాన్ని తెలిపారు. ఆ పార్టీ నాయకులు, ఎండీ హాలీంఖాన్, కణితి రాముడు, మడకం రామారావు, కెల్లా శేఖర్, దామెర్ల శ్రీనివాసరావు, ఎం.డీ జానిపాషా, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన వంట గ్యాస్ ధరను తగ్గించాలి

## పిఓడబ్ల్యు రాష్ట్ర ధ్రాన కార్యదర్శి సిహెచ్ శిరోమణి

**ఖమ్మం కార్పొరేషన్, మార్చి 2, ప్రభాతవార్త :**
కేంద్రంలో మోడీ ప్రభుత్వం మరొక్కసారి వంట గ్యాస్ ధర పెంచి సామాన్య మధ్యతరగతి ప్రజలను గ్యాస్‌కు దూరం చేస్తుందని వారు ఆరోపించారు, గురువారం రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో పిఓడబ్ల్యూ సమావేశంలో సిహెచ్ శిరోమణి మాట్లాడుతూ మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చందంగా మోడీ ప్రభుత్వం గ్యాస్ ధర పెంచిందని ఇప్పటికే పెరిగిన ధరల వలన సామాన్య మధ్యతరగతి ప్రజలు గ్యాస్ కు దూరమయ్యే పరిస్థితి ఏర్పడిందని ఇది మోడి ప్రభుత్వం 2023 సంవత్సరంలో మహిళలకు ఇస్తున్న కానుకగా అని వారు ఆరోపించారు ప్రజలపై పెరిగిన ధరల వలన




సతమతమవుతుందంటే ఈ ధరల పెంపుదల సామాన్య మధ్య తరగతి ప్రజల నడ్డి విరిచిందని వారు ఆరోపించారు కావున పెంచిన వంట గ్యాస్ ధరను వెంటనే ఉపసంహరణ చేసుకోవాలని వారు డిమాండ్ చేశారు, గ్రామాలలో ప్రజలు ఇప్పటికే గ్యాస్ వాడటం ఇబ్బందిగా ఉంటే ఈ ధర వల్ల గ్రామీణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నరు అన్నారు, మోడీ ప్రభుత్వం అదాని అంబానికి దోచిపెట్టడం కోసమే ప్రజలపై భారాలు వేస్తున్నారని వారు ఆరోపించారు, ఒకవైపు ప్రజల ఆస్తులను లూటీ చేస్తున్న అదానిని రక్షించడం కోసం ఈ వంట గ్యాస్ ధరలని వారన్నారు, పేదల డబ్బులు కొల్లగొట్టి అదానికి అప్పజెప్పే విధంగా ఈ ధరలు ఉన్నాయని ఈ ధరలు తగ్గేంతవరకు మహిళలు పెద్ద ఎత్తున ఉద్యమించాలని వారు డిమాండ్ చేశారు. పాలకులు ప్రజలకు రక్షణగా ఉండవలసిన వారు ప్రజల రక్తం తాగే విధంగా వ్యవహరిస్తున్నారని, ఈ ధరల వల్ల ఇప్పటికే ప్రజలు మధ్యతరగతి వారు సతమతమవుతుంటే తగ్గించవలసిన ప్రభుత్వాలు మరోక్కసారి ప్రజలను వంచనకు గరి చేశారని వారు అన్నారు. ఈ సమావేశంలో పిఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి టీ ఝాన్సీ, జిల్లా ఉపాధ్యక్షులు ఆవుల మంగతాయి, జిల్లా నాయకులు షాను, లక్ష్మి, రేణుక, చైతన్య వనిత, అరుణ తదితరులు పాల్గొన్నారు.




# ఇంటిపన్ను, పంపు పన్ను వసూళ్ల ప్రత్యేక సెంటర్‌ను పరిశీలన

## మునిసిపల్ కమీషనర్, మేయర్

**ఖమ్మం కార్పొరేషన్, మార్చి 2, ప్రభాతవార్త :**



2022-23 ఆర్థిక సంత్సరం సంబంధించిన ఇంటిపన్నుల వసూళ్లను గాంధీ చౌక్ ఏరియాలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సెంటర్‌ను పరిశీలించి స్వయంగా కమీషనర్, మేయర్ స్థానిక కార్పొరేటర్ కలసి ఇంటిపన్ను చెల్లించని షాప్‌లకు వెళ్లి వెంటనే ఇంటిపన్ను, పంపు పన్నులవు చెల్లించండి పట్టణ అభివృధికి తోర్పుడండి అని తెలిపినారు. ఖమ్మం నగరపాలక సంస్థ నందు మొత్తం 75,742 ఇండ్లు కలవు అందులో 66,136 నివాసపు ఇండ్లు కాగా నాన్ రెసిడెన్షియల్ ఇండ్లు 5,266, మిక్స్ రెసిడెన్షియల్ 4,338 కలవు మొత్తం ఇంటిపన్ను డిమాండ్ రూ. 29.15 కోట్లు గాను వసూళ్లు 17.10 కోట్లు చేయనైనది మిగిలిన 12.05 కోట్లు వసూళ్లు 31 మార్చ్‌లోపు వసూళ్లు చేసేలా ప్రణాళిక చేయనైనది. ఇందుకోసం ఇంటిపన్ను చెల్లించులకు 14 ప్రత్యేక కలెక్షనవ్ సెంటర్‌లు ఏర్పాటు చేయనైనది, 14 మంది స్పెషల్ ఆఫీసర్లను నియమించనైనది మొండి బకాయి దారులకు 150 మందికి రెడ్ నోటీసులు జారీచేయనైనది. డివిజన్ వారీగా మైక్‌ల ద్వారా ప్రచారం చేయుట, కమీషనర్ ప్రతి రోజు ఇంటిపన్ను, పంపు పన్నుల వసూళ్ల పై బిల్ కలెక్టర్‌లు, రెవిన్యూ ఇన్స్పెక్టర్ లతో సమీక్షా చేస్తూ రెవిన్యూ సిబ్బందికి పలు సూచనలు ఇవ్వనైనది.

# రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం

## నగర మేయర్ పునుకొల్లు నీరజ

**ఖమ్మం కార్పొరేషన్, మార్చి 2, ప్రభాతవార్త :**
ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల 54వ డివిజన్ విడిఓస్ కాలనీ నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రివర్యులు కేసిఆర్ బుహత్తరమైన కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రతి పేదవాడికి కంటి చూపు అందించాలని ఉద్దేశంతో కంటి వెలుగు ఉచితంగా చేయబడతాయి. రీడింగ్, సైట్ సంబంధించిన కళ్లద్దాలు అందించడం జరుగుతుందన్నారు. కావున ప్రభుత్వం రెండో విడతగా కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, ఉప మేయర్ ఫాతిమా జోహార్ ముక్తార్, డిఆర్ జి శిరీష, సూపెర్వైర్ వెంకటేశ్వర్లు, సంధ్యారాణి, స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్, డిఇఓ నాగమణి, పి సైదులు, నాయకులు మాజీ డిప్యూటీ మేయర్ బత్తుల మురళి ప్రసాద్ రావు, బొగ్గవరపు కోటేశ్వరరావు, మన్నేపల్లి వెంకటేశ్వరరావు, ఎలినేని రమణ, పువ్వాళ్ళ నాగేశ్వరావు, ఇరువ నరసింహారావు, మిక్కిలినేని నరేంద్ర, ఏఎన్ఎంలు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.






# పట్టణ ప్రజల ఆరోగ్యం ..కమిషనర్ సారుకు పట్టాదా..?

## -రూ.50 ఇస్తేనే ఇంటింటి చెత్త సేకరణ..

## -చెత్త పన్ను పేరిట జనాన్ని పీడిస్తున్నా మున్సిపల్ అధికారులు

*మణుగూరు రూరల్,మార్చి 02 ప్రభాతవార్త:*

అవును మీరు చదివింది నిజమే..పట్టణ ప్రజల ఆరోగ్యాలతో నాకు సంబంధం లేదు అనుకున్నారో ఏమో.. రూ.50 ఇస్తేనే ఇంటింటికి చెత్త సేకరణ వాహనం వస్తుందని.. లేకపోతే రాదని..మన సారు సెలవిచ్చారు. పినపాక నియోజకవర్గంలో నిధులకు కొరత లేదని ఓ వైపు పినపాక శాసనసభ్యులు,ప్రభుత్వ విప్ రేగా కాంతారావు చెబుతున్నా..మణుగూరు



మున్సిపల్ అధికారులు మాత్రం చెత్తపన్ను పేరిట జనాన్ని పీడిస్తున్నారు. గత 20 రోజులుగా మణుగూరు, సుందరయ్యగనర్, ఆదర్శనగర్, శేషగిరినగర్ తదితర ప్రాంతాల్లో శానిటైజేషన్ అధ్వానంగా ఉంది.పారిశుధ్య పనులు చేపట్టక పోవడంతో,ఇళ్లలో చెత్త పేరుకుపోయి వార్డులన్నీ దుర్వాసనతో కంపుకొడుతున్నాయి. దీంతో దోమలు వృద్ధిచెంది చిన్నారులు,వృద్ధులు అనారోగ్యాలపాలు అవుతున్నారు. మా ఆయన నేను మునసోల్లం..మాకు దమ్మిడి ఆదాయం లేదు. మొన్నటి వరకు మణుగూరు మున్సిపాలిటీ సిబ్బంది రూ. 50ఇస్తేనే చెత్త తీసుకు వెళ్తామంటూ ఇంటికి వచ్చారు.కడతారా..కట్టారా అని బెదిరించారు. చెత్తకు డబ్బులు మేమెక్కడి నుండి ఇవ్వాలి,అసలు చెత్తకు వసూళ్ల ఏంటి..మణుగూరులోనే పుట్టాం..ఇక్కడే పెరిగాం..ఎప్పుడు ఏ అధికారి చెత్త పేరుతో డబ్బులు వసూలు చేయలేదు. ఇళ్లంతా చెత్త పేరుకు పోయి కంపుకొడుతోంది. కలెక్టర్ దృష్టి సారించండి.ఓ సామాన్య మధ్యతరగతి కుటుంబం ఆవేదన.

## ప్రభుత్వవిప్ రేగాను మర్యాదపూర్వకంగా కలసిన ఎస్సై

*అశ్వాపురం,మార్చి02,ప్రభాతవార్త.*



ఇటీవల అశ్వాపురం ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన బి సురేష్‌కుమార్ గురువారం ప్రభుత్వవిప్, పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావును మణుగూరులోని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేశారు.

## పీఎస్సార్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వాలీబాల్ కిట్లు అందజేత

*అశ్వాపురం,మార్చి02,ప్రభాతవార్త.*



ఖమ్మం మాజీ పార్లమెంటుసభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహకారంతో పీఎస్సార్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పినపాక నియోజకవర్గ యువతకు అందజేస్తున్న వాలీబాల్ కిట్లను గురువారం మండలపరిధిలోని మొండికుంటలో ఎంపీటీసీ కమటం నరేష్ చేతులమీదుగా మొండికుంట యువకులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో మొండికుంట మాజీ ఉపసర్పంచ్ పులసాని రాంరెడ్డి,చిట్యాల సతయ ం,పర్వత నరేష్,కొమరం శ్రీను,చెన్నూరి వీరభద్రం,సంగు మహేష్,దాట్ల శంకర్‌రెడ్డి యువకులు పాల్గొన్నారు.

## నెల్లిపాక సొసైటీ సీఈఓ సస్పెన్షన్

*అశ్వాపురం,మార్చి02,ప్రభాతవార్త.*

మండలపరిధిలోని నెల్లిపాక ప్రాధమిక వ్యవసాయ సహకారసంఘం సీఈఓగా విధులు నిర్వర్తిస్తున్న కుంజా రామారావుపై సస్పెన్షన్ వేటు పడింది.2021-22సంవత్సరం నిర్వహించిన ఆడిట్‌లో 20,06,252రూపాయల నిధులు దుర్వినియోగం అయినట్లు ఆడిట్ అధికారి నిగ్గుతేల్చడంతో,సీఈఓను సస్పెండ్ చేయాలని 31డిసెంబర్2022న డీసీఓ ఆదేశించినప్పటికీ,నేటివరకు సీఈఓ సస్పెన్షన్‌ను అమలుచేయక పాలకవర్గం తాత్సారం చేస్తున్నందున,చైర్మన్ తీరుపై డైరెక్టర్లు అసంతృప్తిగా వున్నందున గురువారం మొండికుంటలోని సంఘం కార్యాలయంలో భద్రాద్రికొత్తగూడెం డీసీఓ వెంకటేశ్వర్లు పాలకవర్గంతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘాల బైలాస్ సెక్షన్ 59ప్రకారం డీసీఓ సూచనలతో పాలకవర్గం సీఈఓను సస్పెన్షన్ చేస్తూ తీర్మానం చేశారు. గతంలో ఇద్దరు సీఈఓలు సస్పెన్షన్ : గతంలో నెల్లిపాక సీఈఓలుగా విధులు నిర్వర్తించిన మొండికుంటకు చెందిన రణబోతుల రాంరెడ్డి,భద్రాచలంకు చెందిన శివకుమార్ సస్పెన్షన్‌కు గురయ్యారు.

## ఈనెల 4న మహిళలకు క్రీడాపోటీలు

### - మణుగూరు ఏరియా డీజీఎం(పర్సనల్) సలగల రమేష్

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి2 :*



అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో భాగంగా ఈ నెల 4న మణుగూరు ఏరియా భద్రాద్రి స్టేడియం నందు సింగరేణి కుటుంబాల మహిళలకు, యువతులకు క్రీడాపోటీలు నిర్వహించనున్నట్లు ఏరియా డీజీఎం(పర్సనల్) సలగల రమేష్ తెలిపారు. ఆయన గురువారం విలేకరులతో మాట్లాడారు. ఈ క్రీడాపోటీల్లో భాగంగా టగ్‌ఆఫ్‌వార్, బాల్‌త్రో, బాల్‌ఇన్‌బాస్కెట్, బాంబ్ ఇన్ సిటీ వంటి క్రీడాపోటీలు నిర్వహించనన్నట్లు తెలిపారు. సింగరేణి మహిళలు, యువతులు ఈ పోటీల్లో అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## సురక్షితమైన తాగునీటిని సరఫరాచేయాలి

### -ఏఐటీయూసీ మణుగూరు ఏరియా బ్రాంచి సెక్రెటరీ వై.రాంగోపాల్

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి2 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో కాలనీల్లో కార్మికులకు సరఫరాచేస్తున్న మంచినీరు కలుషితమవుతుందని తద్వారా అనారోగ్యాల పాలవుతున్నారని, సురక్షితమైన తాగునీటినే సరఫరాచేయాలని ఏఐటీయూసీ మణుగూరు ఏరియా బ్రాంచి సెక్రెటరీ వై.రాంగోపాల్ అన్నారు. ఆయన గురువారం విలేకరులతో మాట్లాడారు. ఈ విషయమై ఏరియా జీఎంను కలిసి వినతిపత్రం కూడా అందజేయడం జరిగిందన్నారు. మణుగూరు ఏరియా సింగరేణి ఆస్పత్రిలో క్యాజువాలిటీ నందు ఏసీలు పనిచేయడం లేదని, మరుగుదొడ్లకు తలుపులు, వాష్‌బేసిన్లు సరిగాలేవన్నారు. ఎక్స్‌రే సౌకర్యం కల్పించాలన్నారు. ప్రతినెలా వచ్చే స్పెషలిస్టు వైద్యులు రావడంలేదన్నారు. ఆస్పత్రిలో గైనకాలజిస్టును నియమించే విధంగా చర్యలు తీసుకోవాలని, నెలనెలా వేరు వేరు కంపెనీల మందులు ఇస్తున్నారని, అవసరమైన మందులు అందుబాటులో ఉండటం లేదన్న అంశాలను కూడా ఏరియా జీఎం దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన తెలిపారు.

## విద్యుత్ దీపాలు ఏర్పాటుచేయాలి

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి2 :*



మండల ంలోని సమితి సింగారం గ్రామంలో విద్యుత్ స్తంబాలకు విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని కోరుతూ గ్రామస్తులు గురువారం పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్‌కు గ్రమస్తుల సంతకాలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కనితి ప్రవీణ్‌కుమార్, నాంపల్లి కార్తీక్, యాకూబ్‌పాష, ఖాసిం, రాజయ్య, సుజాత, కౌర్, గౌస్యా, లత, బుద్దుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవిజ్ఞాన్ స్కూల్ ఆధ్వర్యంలో ప్రభుత్వవిప్ రేగాకు సన్మానం

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి2 :*



ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావును గురువారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శ్రీవిజ్ఞాన్ స్కూల్ కరస్పాండెంట్ సాంబశివరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం, జ్ఞాపికను అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సురేష్, ఉపాధ్యాయులు రవికుమార్, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వవిప్ రేగాను కలిసిన ఎస్సై సురేష్

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి2 :*



ఇటీవల నూతనంగా అశ్వాపురం ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా బి.సురేష్ గురువారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసినట్లు తెలిపారు.

## విద్యుత్ ఉద్యోగుల ఆందోళన

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి2 :*

విద్యుత్ ఉద్యోగులకు పీఆర్సీ అమలుచేయాలని డిమాండ్ చేస్తూ బీటీపీఎస్ విద్యుత్ ఉద్యోగులు జేఏసీ ఆధ్వర్యంలో గురువారం నిరసన ఆందోళన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు శ్రీనివాసరెడ్డి, వి.ప్రసాద్, రవిప్రసాద్, సత్యనారాయణ, ప్రేమ్‌కుమార్, వీరస్వామి, రాజబాబు, రవితేజ తదితరులు పాల్గొన్నారు.



# అంగరంగవైభవంగా పగిడిద్దరాజు జాతర

## గద్దెలపై కొలువుదీరిన వనదేవతలు

*గుండాల, మార్చి 3 ప్రభాతవార్త :*

ఆసియా ఖండంలోనే అతిపెద్ద ఆదివాసీ మేడారం జాతర సమ్మక్క''' భర్త అయిన పగిడిద్దరాజు జాతర మండలంలోని వేపలగడ్డ గ్రామ సమీపంలోని గద్దెలవద్ద అంగరంగ వైభంవంగా ప్రారంభమైంది. రెండోరోజులో భాగంగా బుధవారం పగిడిద్ద రాజును గద్దెలపై ప్రతిష్ఠించిన అనంతరం గురువారం వనాన్ని గద్దెలపై ప్రతిష్ఠించారు. అర్రెం వంశీయులు,



పూజార్లు, వడ్డెలు తళపతులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వనాన్ని డప్పువాయిద్యాలతో శివసత్తుల పూనకాలతో భక్తుల పొర్లుదండాలతో వేలాది మంది భక్తజనం పోలీస్‌బందోబస్తు నడుమ పగిడ్డిరాజును సమ్మక్కను ఎదురిళ్ళిన అనంతరం గద్దెలపై ప్రతిష్ఠించారు దీంతో నిండు జాతర ప్రారంభం కావడంతో ఈ అపూర్వఘట్టాన్ని చూసేందుకు భక్తులు పోటెత్తారు. ఆలయ ప్రాంగనాన్ని విద్యుత్ దీపాలతో



ప్రత్యేకంగా అలంకరించారు. సాయంత్రం జోగుకువెళ్ళిన అనంతరం రాత్రి వనదేవతలకు గంగా స్నానం నిర్వహిస్తారు. గిరిజన సాంప్రదాయాల నడుమ పెయ్యని హారమిస్తారు. ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల నుండి భక్తులు జాతరకు వచ్చి వనదేవతలకు మొక్కులు చెల్లించుకుంటున్నారు. ఈ యేడాది భక్తులు అధిక సంఖ్యలో జాతరకు రావడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. శివసత్తులు వన దేవతలకు ప్రత్యేక బోనాలు సమర్పించే ఘట్టాన్ని చూసేందకు భక్తులు ప్రత్యేక శ్రద్ద చూపుతారు. పినపాక మాజీ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, ములుగు ఎంఎల్ఏ సీతక్కలు వనదేవతలకు మొక్కులు చెల్లించుకున్నారు. శివసత్తుల నాట్యప్రదర్షన చూపరులను ఎంతగానో ఆకట్టుకుంటుంది. జాతరలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా సిఐ కరుణాకర్, ఎస్ఐ రాజశేఖర్ భారీబందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూజార్లు అర్రెం అప్పయ్య, లక్ష్మీనర్సు, కాంతారావు, చిన్న కాంతారావు, నాగేశ్వరావు, భిక్షం, లోఇ్మనారాయణ, లచ్చుపటేల్, నాగయ్య, రామారావు, సత్యం, సతీష్, అర్రెం పెద్దబుచ్చయ్యలు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలి



*టేకులపల్లి ప్రభాతవార్త:*

మండలంలోని బర్లగూడెం పంచాయతీలోని గ్రామస్తుల విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని బేతంపూడి సొసైటి చైర్మనల్ లక్కినేని సురేందర్‌రావు విద్యుత్‌శాఖ అధికారులను కోరారు. ఈ సందర్భంగా గురువారం విద్యుత్ శాఖ ఏఈతో మాట్లాడారు. బర్లగూడెం గ్రామంలోని రైతులు వెసవి కాలంలో కరెంట్ పోలు వేసి భూములకు నిరు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల అద్యక్షులు గుగులోత్ రాంచందర్‌నాయక్, గ్రామ పెద్దలు రైతులు పాల్గొన్నారు.

## ఇష్టపడి చదివితేనే విజయం

*బోనకల్, మార్చి 2, ప్రభాతవార్త :*



మండలంలోని గోవిందాపురం (ఎల్) గ్రామ వాస్తవ్యులు గోళ్ళ శ్రీనివాస్‌రావు, గోళ్ళ రాధమ్మ కుమారుడు ఎన్ఆర్ఐ సైదులు యాదవ్ గోళ్ళ అమెరికా కాలిఫోర్నియాలో గత 8సంవత్సరాలుగా సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తూ, ప్రస్తుతం తానే ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీని నడిపించే స్దాయిలో ఉన్నాడు. ఆయన గురువారం స్వదేశ ఆగమన సందర్బంగా భావమెట్టెల నాగరాజు అక్క రేణుక మేనల్లుడు మోహిత్‌కుమార్‌యాదవ్, సినీ గేయ రచయిత కువ్వారపు నాగరాజు, స్నేహితులు తెనాలి దినేష్, రవిజాదవ్, కుటుంబ సభ్యులు, బంధువులు శంషాబాద్ ఎయిర్పోర్ట్‌లో ఆయనకు ఘన స్వాగతం పలికారు. గొల్ల సైదులు కుటుంబం ఆర్దికంగా వెనుకబడి ఉన్న తన తల్లిదండ్రులు తన విద్య పట్ల ఏ మాత్రం వెనుకంజు వేయలేదని, చిన్ననాటి నుండి ప్రభ/త్వ పాఠశ్శాలలో తన విద్యాభ్యాసం పూర్తి చేసినట్లు తెలిపారు. నిత్యం ఎంతో శ్రమించి చదువుకుంటూ ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ నకంటూ ఓ ప్రత్యేకత ఉండాలనే లక్ష్యంతో నిరంతరం కష్టపడుతూ ఉండేవాడు. తాను గురువారం ఈస్దాయిలో ఉండడానికి తన తల్లిదండ్రులు సహకారం, అలాగే తనకి విద్యనేర్పిన గురువులు వారి చూపిన బాటలో నడవడమేనని సైదులు అన్నారు. ప్రతి ఒక్క విద్యార్ది తల్లిదండ్రులు గురువు చెప్పిన బాటలో నడుస్తూ ఇష్టపడి విద్యను అభ్యసిస్టే విజయం దానంతట అదే సొంతమౌతుందని సైదులుపలువురు తెలిపారు. తమ గ్రామం నుండి సైదులు ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీ నడిపంచే స్దాయిలో ఉండటంతో గ్రామం నుంచి కూడా అతనికి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

## బీజేపీకి దేశవ్యాప్త ఆమోదం

*ఖమ్మం రూరల్, మార్చి 2, ప్రభాతవార్త :*



. బీజేపీకి దేశవ్యాప్త ఆమోదం లభిస్తున్నదని కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి గురువారం పేర్కొన్నారు. ఈశాన్య రాష్ట్రాలైన నాగాలాండ్ త్రిపురలో బీజేపీ ఘన విజయాన్ని సాధించిన స ం ద ం బ ం గా హైదరాబాదులో బీజేపీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు బండి సంజయ్ ఆద్వర్యంలో జరిగిన సంబురాల కార్యక్రమంలో పాల్గొన్న శ్రీధర్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.... నరేంద్రమోడీ పాలనకు దేశ ప్రజలు నీరాజనాలు పలుకుతున్నారని ఈశాన్య రాష్ట్రాల్లో బీజేపీ ప్రత్యేక దృష్టి సారించి ఆ ప్రాంత అభివృద్ధికి చేసిన కృషి ఫలితాన్ని ఈశాన్య రాష్ట్రాల ప్రజలు గుర్తించారని అందుకే బీజేపీకి పట్టం కట్టారని శ్రీధర్‌రెడ్డి అన్నారు. ఈశాన్య రాష్ట్రాత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అడ్రస్ గల్లంతైందని తెలంగాణలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా టీఆర్ఎస్ కాంగ్రెస్ కనుమరుగు కావడం ఖాయమన్నారు. తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కార్ కావాలనేటువంటి అభిలాష ప్రజల్లో స్పష్టంగా కనడుతుందన్నారు. తెలంగాణ వ్యాప్తంగా ఇటీవల బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన స్ట్రీట్ కార్నర్ మీటింగులకువచ్చిన స్పందన దీనికి ఉదాహరణ అన్నారు.

## శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు



*సత్తుపల్లి, మార్చి 02, ప్రభాతవార్త:*

సత్తుపల్లి పట్టణంలోని జేవీఆర్‌పార్కు ఎదురుగా ఉన్న వేంచేసి యున్న శ్రీ షిర్డిసాయిబాబా ఆలయంలో గురువారం వేకువ జామునే బాబాకు అభిషేకాలు, అర్చనలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. మధ్యాహ్న హారతి కార్యక్రమం అనంతరం కూసంపూడి వర్దన్‌రావు, కమలావతి దంపతులు దంపతులు అన్నదానం నిమిత్తం రూ. 7,516 లను బాబా ఆలయ కమిటీ అధ్యక్షులు అడపా సత్యసాయి, కృష్ణ ప్రసాద్, కోశాధికారి దోషపాటి రాజాలకు విరాళాన్ని అందజేశారు. రాత్రి బాబావారికి పవళింపు సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు అడపా సత్యసాయి, కృష్ణ ప్రసాద్, కోశాధికారి దోషపాటి రాజాఆలయ గుమస్తా ఓబిలశెట్టి కోటేశ్వరరావు, భక్తులు పాల్గొన్నారు.

# ఇల్లెందు వార్త

## బోడులో బహిరంగ సభను జయప్రదం చేయండి



*టేకులపల్లి, ప్రభాతవార్త:*

ఈ నెల 6న బోడును మండల కేంద్రంగా ఏర్పాటు చేసి ఇల్లందును రెవిన్యూ డివిజన్‌గా గుర్తించాలని జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని న్యూడెమోక్రసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆవునూరి మధు పిలుపు నిచ్చారు. గురువారం పాతర్లగడ్డ, రాంచంద్రునిపేటతో పాటు పలు గ్రామాల్లో జరిగిన సమావేశంలో ప్రచార పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. బోడు మండల ఏర్పాటుకై సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసి ఆధ్వర్యంలో గత సంవత్సర కాలం నుండి అనేక ఆందోళన నిర్వహిస్తుందని, టీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకునే పరిస్థితి లేదని, మండల వ్యాప్తంగా పాదయాత్రతోపాటు అనేక నిరసన కార్యక్రమాలు చేపట్టిన మన్నారు. ఈ సభకు ప్రజలు అధిక సంఖ్యలో పాలొని జయప్రదం చేయాలని కొరారు. కార్యక్రమంలో మండల నాయకులు ఎట్టి నరసింహారావు, మేకల వినోద్, పునెం సమ్మయ్య, వెంకటేశ్వర్లు, వజ్జ పాపయ్య, ముడిగ నర్సింహారావు, మోకాళ్ల రవి, హరీష్, లక్ష్మయ్య, చిట్టి మోకాళ్ల ముత్తయ్య, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## సామాన్యుల నడ్డి విరుస్తున్న కేంద్ర ప్రభుత్వం

*టేకులపల్లి,ప్రభాతవార్త:*

దేశంలో సామాన్యుల నడ్డి విరుస్తున్న ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వమని సీపీఐ పార్టీ భద్రాద్రి కొత్తనగూడెం జిల్లా కౌన్సిల్ సభ్యులు గుగులోత్ రాంచందర్ అన్నారు. . బిజేపీ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత గ్యాస్ సిలిండర్ ధర అనేక సార్లు పెంచిందన్నారు. ఒక వైపు చాలి చాలని జీతాలతో కుటుంబాన్ని నెట్టుకు వస్తుంటే ఇటు వంట గ్యాస్, నిత్యవసర వస్తువుల ధరలు మరింత భారంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి 460 రూపాయలు ఉన్న గ్యాస్ సిలిండర్ ధర నేడు 1200కి తీసుకొచ్చారరని మోడి ప్రభుత్వం మధ్యతరగతి కుటుంబాల నడ్డి విరిచే కార్యక్రమం చేపడుతున్నారని, దేశంలో అన్ని కట్టెల పోయి ఉన్న స్థానంలో గ్యాస్ సిలిండర్ లు ఫ్రీగా ఇస్తామని చెప్పి దాని ధరలను మూడు ఇంతలుగా పెంచి మహిళల కళ్లలో కారం కొట్టి కనీళ్ళు తెప్పిస్తునన్నారని, గడియాకు ఒక సారి పెరుగుతున్న గ్యాస్ ధరతో దేశ ప్రజలకు గుండె దడ రేటుకు వంట గ్యాస్ అమ్ముతున్న ప్రభుత్వముగా ప్రపంచా రికార్డు సృష్టిస్తున్నారన్నారు.

## మనువాద పునరుద్ధరణ కుట్రలను ప్రతిఘటిద్దాం..



*టేకులపల్లి,ప్రభాతవార్త:*

మనువాద పునరుద్ధరణ కుట్రలను ప్రతిఘటిద్దామని స్త్రీ పురుష సమానత్వాన్నికై పోరాడుదాంమని మార్చి 8న అంతర్జాతీయ శ్రామిక పోరాట దినం వర్ధిలాలి అని ప్రగతి శీల మహిళ సంఘ( పివోడబ్ల్యు) జిల్లా ప్రధాన కార్యదర్శి బయ్యా శారధ అన్నారు. గురువారం బద్దుతండా గ్రామంలోని సర్పంచ్ భూక్య చిన్ని అద్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడారు. అంతర్జాతీయ శ్రామిక మహిళ పోరాట దినంను ప్రభుత్వాలు, అధికార పార్టీలు ఉత్సవంగా, పండుగలా మార్చి వేస్తున్నారని ఇది సమానత్వం, ఆత్మ గౌరవం, హక్కుల కోసం చేసిన పోరాట ఫలితంగా లభించిందని అన్నారు. 2023 మహిళాభివృద్ధిని దెబ్బ తీస్తూ స్త్రీ పురుష అసమానత్వాన్ని పెంచి పోషించే బిజేపి బ్రహ్మణీయ , పితృస్వామిక పాలనకు వ్యతిరేకంగా పోరాడుదాం అంటుపిలుపు నిచ్చారు. మోడి ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరల పెంపుకు నిరసిస్తూ ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా గౌరవ అద్యక్షురాలు కళావతి, జిల్లా సహాయ కార్యదర్శి సుగుణ, మండల అద్యక్ష,కార్యదర్శులు చిట్టెమ్మ, చింత లాలమ్మ, ఇప్టూ రాష్ట్ర ఉపాధ్యాక్షులు జె. సీతారామయ్య, హర్జ్య, భానుచందర్, నర్సింగ్ , సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన ఆదివాసీలు



*దమ్మపేట, మార్చి 2 (ప్రభాతవార్త):*
మండల పరిధిలోని తాటిసుబ్బన్నగూడెంలో అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావును ఇండ్ల స్థలాల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం వినతిపత్రం అందజేశారు. అశ్వారావుపేట మండల పరిధిలోని వినాకపురం పంచాయతీ ఆదివాసీలు ఎన్నో ఏళ్ళుగా మేము ఈ ప్రాంతంలో నివశిస్తున్నప్పటికి మాకు గృహాలు లేక ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. పిల్లలకు కూడా సరైన విద్యను అందించలేని స్థితిలో ఉన్నామని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రం లేక పోవడం, మంచినీటి సమస్య తీవ్రంగా ఉండటంతో ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. కావున వినాయకపురం పంచాయతీలో గల ప్రభుత్వ రెవెన్యూభూమిన ఇండ్ల స్థలాలకు కేటాయించాలని ఈ సందర్భంగా గ్రామస్థులు ఎమ్మెల్యేను కోరారు. అదే విధంగా గండుగులపల్లి పంచాయతీ ప్రజలు సిపిఐఎంఎల్ ప్రజాపంథా ఆధ్వర్యంలో మెచ్చాను కలిసి వినతి చేసుకున్నారు. కొత్త కాలనీలో సిసి రోడ్డు నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి అమర్లపూడి రాము, జి ప్రభాకర్, బండి ఆదినారాయణ, ముత్యాలరావు, బొంత కుమార్, మడివి శ్రీను, లక్ష్మయ్య, నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## మహిళ చట్టాలపై అవగాహన



*అశ్వారావుపేట రూరల్, మార్చి 2 (ప్రభాతవార్త):*
మండల పరిధిలోని కుడుముల పాడు అంగన్‌వాడీ కేంద్రంలో మహిళ చట్టాలపై, ఇతర హక్కులపై గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నేషనల్ ఉమన్స్‌డే వారోత్సవాలలో భాగంగా గ్రామంలో జరిగిన సమావేశంలో సిడిపిఓ రోజారాణి మాట్లాడుతూ లైంగిక వివక్ష, మహిళా చట్టాలు, హక్కులపై అవగాహన కల్పించారు. గుడ్ టచ్ బ్యాడ్ టచ్‌ల గురించి వివరించారు. అదే విధంగా పిల్లలు, తల్లులు తీసుకోవాల్సిన పోషకాహార పదార్థాలపై తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ సౌజన్య, అంగన్‌వాడీ కార్యకర్త తదితరులు పాల్గొన్నారు.

## ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం



*అశ్వారావుపేట రూరల్, మార్చి 2 (ప్రభాతవార్త):*
స్థానిక వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో మండల పరిధిలోని మల్లాయిగూడెంలో ఒక్కరోజు రైతు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. గిరిజన ఉప ప్రణాళిక 2020–23లో భాగంగా జరిగిన ఈ కార్యక్రమంలో సేద్య విభాగ ఆచార్యులు కె నాగాంజలి వ్యవసాయ పంటల యాజమాన్య పద్ధతులు, వ్యవసాయ ఆధారిత రంగాల వలన లాభాల గురించి వివరించారు. పుట్టగొడుగుల పెంపకం, పట్టు పురుగుల పెంపకం, తేనెటీగల పెంపకంను రైతులు ఆచరించాలని అన్నారు. మామిడి, పామాయిల్ తోటల్లో తేనెటీగలను పెంచి భవిష్యత్‌తరాలకు జీవన భరోసా ఇవ్వాలని తెలిపారు. చిరుధాన్యాల సాగుతో కలిగే లాభాల గురించి తెలియజేశారు. జీవన ఎరువుల ప్యాకెట్లను కళాశాల అసోసియేట్ డీన్ అహ్మద్ హుస్సేన్ చేతుల మీదుగా గిరిజనులకు అందజేశారు. ఈ కార్యక్రమంలోఆచార్యులు ఎం రాంప్రసాద్, టి పావని, వెటర్నరీ డాక్టర్ స్వప్న, స్రవంతి, శిరీష, గోపాలకృష్ణమూర్తి, నారం రాజశేఖర్, బుచ్చయ్య, దారా ప్రసాద్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలలో వార్షికోత్సవ వేడుకలు



*అశ్వారావుపేట రూరల్, మార్చి 2 (ప్రభాతవార్త):*
స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థులు ఆటపాటలతో అలరించారు. వేడుకలో పాల్గొన్న ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి మాట్లాడుతూ ప్రభుత్వం పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య



అందించాలనే ఉద్దేశ్యంతో పాఠశాలలు, గురుకులాలు, కళాశాలలు ఏర్పాటు చేసి అభివృద్ధి చేస్తుందని అన్నారు. విద్యార్థులు కూడా చదువును కష్టంగా కాకుండా ఇష్టంగా చదివి మంచి ఫలితాలు సాధించాలని పేర్కొన్నారు. వాటర్ ప్లాంట్ పునరుద్ధరణ కొరకు కళాశాలకు రూ.5వేలను ఈ సందర్భంగా ఎంపిపి అందజేశారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ సాగర్, వాసవిక్లబ్ అధ్యక్షులు శీమకుర్తి సుబ్బారావు, బిఆర్ఎస్ నాయకులు మోహన్‌రెడ్డి, యుఎస్ ప్రకాశరావు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన ధరలకు నిరసనగా ప్రజాపంథా ప్రదర్శన



*అశ్వారావుపేట టౌన్, మార్చి 2 (ప్రభాతవార్త):*
కేంద్ర ప్రభుత్వం పెట్రోలియం ఉత్పత్తి దరలను పెంచడంపై సిపిఐఎంఎల్ ప్రజాపంథా ఆధ్వర్యంలో మంగళవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి వాసం బుచ్చిరాజు మాట్లాడుతూ గ్యాస్ ధరలను పెంచడం దుర్మార్గమైన చర్య అని ఇది సామాన్యుడిపై మోయలేని భారం అని అన్నారు. వెంటనే కేంద్రం గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిఒడబ్ల్యూ మండల నాయకులు కొమరం లక్ష్మి, సాయి, వెంకటేశ్వరావు, మహిళ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పేటలో బిజెపి నాయకుల సంబురాలు



*అశ్వారావుపేట రూరల్, మార్చి 2 (ప్రభాతవార్త):*
త్రిపుర, నాగాలాండ్, మేఘాలయ రాష్ట్రాల్లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో భారతీయ జనతాపార్టీ విజయం సాధించడంతో మండల కేంద్రం అశ్వారావుపేటలో గురువారం బిజెపి నాయులు సంబురాలు చేసుకున్నారు. స్థానిక బస్టాండ్ సెంటర్‌లో బాణసంచా కాల్చి మిఠాయిలు పంచుకున్నారు. బిజెపి స్పష్టమైన ఆధిక్యం సాధించి అద్భుతమైన విజయం సాధించిందని అన్నారు. ఈ విజయంతో బిజెపి నేతల్లో సరికొత్త ఉత్సాహం నెలకొందని అన్నారు. ఈ కార్యక్రమంలో మెట్ట వెంకటేష్, బండారు చంద్రశేఖర్, నైనారపు రాజేష్, ఎస్‌వీటి కొండ, రాము, పుష్కర్ కుమార్, విజయ్, నరేష్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# అశ్వారావుపేట వార్త

## చెన్నారావుని పరామర్శించిన యంయల్ఏ



*దమ్మపేట రూరల్ ,మార్చి2 (ప్రభాతవార్త :*
మండలంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా, రాజకీయ సామాజిక సేవాకార్యకర్తగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వద్ద ప్రశంసలు పొందిన పట్టణానికి చెందిన సీనియర్ తేదేపా మాజీ మండల అధ్యక్షులు నాయుడు చెన్నారావుని స్థానిక అశ్వారావుపేట శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు గురువారం పరామర్శించారు. గత కొంతకాలంగా శ్వాసకోశ సంబందిత వ్యాదితో అనారోగ్య రీత్యా పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న చెన్నారావు ఆరోగ్య పరిస్థితిని చూసి యంయల్ఏ మనసుకలిచి వేసింది. గత అసెంబ్లీ ఎన్నికలలో (2019) మెచ్చా నాగేశ్వరరావు గెలుపుకోసం అహర్నిశలు శ్రమించిన నిజాయితీ గల యువనాయకుడు అకస్మాత్తుగా అనారోగ్యబారిన పడటం స్థానిక నేతలు, తేదేపా అభిమానులు జీర్ణించుకోలేక పోతున్నారు. ఇప్పటి వరకు హైద్రాబాద్ లోని ప్రత్యేక వైద్యశాలలో చికిత్స పొంది చెన్నారావు నేడు పట్టణంలోని తన స్వగృహానికి విషయం తెలుసుకొని అభిమానులు పరామర్శిస్తున్నారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి పైడి వెంకటేశ్వరరావు, స్థానిక సర్పంచ్ ఉయ్యాల చిన్న వెంకటేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

## నేడు భగ్గుమన్న గ్యాస్ ధరలపై బిఆర్‌యస్ నిరసన

*దమ్మపేట రూరల్ ,మార్చి2 (ప్రభాతవార్త :*
కేంద్ర ప్రభుత్వం మార్చి 1వతేదీనుండి వంటగ్యాస్, కమర్షియల్ గ్యాస్ ధరలను అమాంతంగా పెంచడాన్ని నిరసిస్తూ నేడు పట్టణంలోని మండలపల్లి క్రాస్ రోడ్ వద్ద బిఆర్‌యస్ పార్టీ పిలుపు మేరకు ఆయా పార్టీల కార్యకర్తల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్లు మండల బిఆర్‌యస్ పార్టీ అధ్యక్ష,కార్యదర్శులు దొడ్డాకుల రాజేశ్వరరావు, దొడ్డా రమేష్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. కార్యకర్తలు సకాలంలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు

### నేడు కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ :

నేడు పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయంలో యంయల్ఏ మెచ్చా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కళ్యాణ లక్ష్మీ చెక్కులు , ఇండ్ల పట్టాల పంపిణీ ఓ ప్రకటనలో తెలిపారు. లబ్ధిదారులు, గ్రామస్థులు కార్యక్రమానికి హాజరుకావాలని కోరారు.

## పండితాపురంలో వైభవంగా కళ్యాణోత్సవం

*కామేపల్లి, మార్చి 2 (ప్రభాతవార్త):*
కామేపల్లి మండలం పండితాపురంలో గురువారం రాత్రి పార్వతీ సమేత రామలింగేశ్వరస్వామి వారి కళ్యాణంను వైభవంగా నిర్వహించారు. మహోత్సవ వేడుకల్లో భాగంగా స్వామి వారి కళ్యాణాన్ని సాంప్రదాయ బద్ధంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.తొలుత ఆలయంలో మహాన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పండితాపురం,కొండాయిగూడెం,కొమ్మినేపల్లి భక్తులు, గ్రామస్తులు విరివిగా పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

*భద్రాచలంఅర్బన్, (ప్రభాతవార్త):*
భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భద్రాచలం శాసనసభ్యులు పొదెం వీరయ్య ఆదేశానుసారం కాంగ్రెస్ నాయకులు చేతుల మీదుగా వాజేడు మండలం, శ్రీరాంనగర్‌కు చెందిన జజారి సర్వేశ్వరరావుకు గురువారం సీఎంఆర్ఎఫ్ రూ.15వేలు విలువ గల చెక్కును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సరేళ్ళ నరేష్, టిపిసీసీ సభ్యులు బుడగం శ్రీనివాస్, మాజీ గ్రంథాలయ చైర్మన్ భోగాల శ్రీనివాస్‌రెడ్డి, సరేళ్ళ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# రూ. 15 లక్షలు రికవరీకి సిఫారసు

*-మొక్కల లెక్కలు మిస్..రీప్లేస్‌మెంటుకు ఎస్..-అడ్వాన్స్‌ల పైకానికి పనులు జరగలేదు-పనుల రికవరీకి 15 రోజుల గడువు*





*కారేపల్లి, ప్రభాతవార్త, మార్చి 2*

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులకు సంబందించి సింగరేణి మండలంలో గత 3 రోజులుగా నిర్వహించిన సామాజిక తనిఖీలో రూ. 15లక్షలకు పైగా రికవరీకి అధికారులు సిఫారసు చేసారు. పనులు చేయకుండానే 8 గ్రామ పంచాయతీలలో సొమ్ము డ్రా అయినట్లు గుర్తించారు. సింగరేణి మండలంలో ఉపాధి హామీ పనులకు సంబందించి 3 రోజులుగా నిర్వహిస్తున్న సామాజిక తనిఖీ, ప్రజావేదిక కార్యక్రమం గురువారంతో ముగిసింది. ఎంపిడివో చంద్రశేఖర్ అద్యక్షతన గత 3 రోజులుగా సామాజిక తనిఖీ బృందంచే 41 పంచాయతీలలో జరిగిన 6818 పనులకు సంబందించి రూ. 19కోట్ల 25 లక్షల 2905ల పనులకు సంబందించి సామాజిక తనిఖీ బృందంచే పనుల పరిశీలన నిర్వహించారు. జరిగిన పనులలో ముందస్తుగా వైకుంఠధామం, డంపింగ్‌యార్డు , వర్మీకాంపోస్టు పనులకు సంబందించిన పైకంలో పనులు నిర్వహించకుండానే పైకం డ్రా చేసినట్లుగా పరిశీలక బృందం సభ్యులు గుర్తించారు. ఉసిరికాయలపల్లి, విశ్వనాధపల్లి, చినమడెంపల్లి, మాదారం, సీతారాంపురం, మాణిక్యారం, సింగరేణి, పోలంపల్లి పంచాయతీలలో లక్షా 35వేల పైకాన్ని అడ్వాన్స్‌లుగా చెల్లించినా పనులు పూర్తికాకపోవడం విస్మయం కలిగిస్తుంది. అయితే ఎట్టకేలకు అధికారులు రూ. 15లక్షల సొమ్మును రికవరీ, పెనాల్టీ రూపంలో విధించిన క్రమంలో ఆయా పనులకు సంబందించి 15 రోజుల వ్యవధిలో పూర్తి సమాచారాన్ని అందించాల్సిందిగా సిపారసు చేసారు. ఇకపోతే అనేక పంచాయతీలలో హరితహారం, ఎవెన్యూ ప్లాంటేషన్, పల్లె ప్రకృతి వనాలలో నాటిన మొక్కలు కనపడకపోవడంతో పాటు ఆయా మొక్కల సంరక్షణ విషయమై నివేదికలు సమర్పించారు. కాగా మొక్కలను రిప్లేస్‌మెంటు చేసేందుకు మరొక అవకాశాన్ని గ్రామపంచాయతీలకు కల్పించారు. కారేపల్లి పంచాయతీకి సంబందించి పల్లె ప్రకృతివనం, సంత ప్రదేశంలో ఏర్పాటుచేయగా మొక్కలు చనిపోయిన విషయం సామాజిక తనిఖీ బృందం తెలపగా మరల మొక్కలు వేయాలని డిఆర్‌డిఓ ఎడి శిరీష ఆదేశించారు. ముగింపు కార్యక్రమంలో డిఆర్‌డిఓ ఎడి శిరీష మాట్లాడుతూ ఉపాధి హామీ పనులకు సంబందించి తప్పులు జరగకుండా సరైన మార్గంలో వెళ్లే క్రమంలో సామాజిక తనిఖీలు ఉపయోగపడతాయన్నారు. అధికారులు, ఫీల్డ్ వర్కర్లు సమన్వయంతో పనిచేయాలన్నారు. రికవరీలకు సంబందించి పర్సనల్ విచారణ పిడి వద్ద జరుగుతుందని, 15 రోజుల వ్యవధిలో రికవరీలకు సంబందించి తగు సమాచారాన్ని అందివాల్సి ఉంటుందన్నారు. ఎంపిడివో చంద్రశేఖర్ మాట్లాడుతూ సామాజిక తనిఖీ బృందం పంచాయతీలలో జరిగిన ఉపాధి హామీ పనులను క్షుణ్ణంగా పరిశీలించినట్లు చెప్పారు. పంచాయతీ కార్యదర్శులకు ఉపాధి హామీ పనులు నిర్వహణ ఎలా ఉంటుందో సామాజిక తనిఖీ బృందం పరిశీలన ద్వారా అర్ధమైతుందన్నారు. ఎస్ఆర్‌పి జె. రమేష్ మాట్లాడుతూ 41 పంచాయతీలలో ఉపాధి హామీ పనులకు సంబందించి క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి నివేదికలు అందజేయడం జరిగిందన్నారు. 8 పంచాయతీల్లో డంపింగ్ యార్డు, వైకుంఠదామం పనులకు సంబందించి అడ్వాన్స్ పేమెంటు జరిగినా పనులు జరగలేదనేది పరిశీలనలో వెల్లడైందన్నారు. సామాజిక బృందానికి పంచాయతీలలో పనులకు సంబందించి పంచాయతీ కార్యదర్శులు ఎంపిడివో అందించిన సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎపివో రంగనాయకమ్మ, ఎపిడి శ్రీదేవి, విజిలెన్స్ డిఇఓ పవన్, ఎస్ఆర్‌పి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.




## పంచాయతీ కార్యాలయానికి స్థలం వితరణ



*కారేపల్లి, ప్రభాతవార్త, మార్చి 2*

సింగరేణి మండలం పాత కమలాపురం పంచాయతీ కార్యాలయానికి గురువారం వడ్డె పెద్ద అప్పారావు, వడ్డె చందు, చౌదరిలు స్తలాన్ని దానంగా అందజేసి దానపత్రాన్ని సర్పంచ్ గుగులోతు పద్మా మంగ్యానాయక్‌లకు అందజేసారు నూతనంగా పంచాయతీ ఏర్పడటంతో పంచాయతీ కార్యాలయం లేక అద్దెభవనంలో నిర్వహిస్తున్నారు ఇటీవల ప్రభుత్వం నూతన పంచాయతీ భవనాలకు నిదులు మంజూరి చేయడంతో పాత కమలాపురంకు చెందిన ఇరువురు స్తలాన్ని ఇవ్వడానికి ముందుకు వచ్చారు ఈ కార్యక్రమంలో కొత్త తిరుపతయ్య, కొల్లి తిరుపతయ్య, రైతుబంధు మండల కన్వీనర్ గుగు లోతు శ్రీనునాయక్‌సమక్షంలో స్థలానికి సంబందించిన దాన పత్రం అందజేసారు.

## ఉచిత కంటి ఆపరేషన్



*వైరా, మార్చి02,ప్రభాతవార్త:*

వైరా లయన్స్ కంటి హాస్పిటల్ నందు నిరుపేద వృద్దులు అయిన రాచబంటి అంజమ్మ, రుద్రాక్ష లక్ష్మీ, చింతా నర్సింహారావులకు లయన్స్ కంటి హాస్పిటల్ నిర్వాహకులు వుంద్రు శ్యామ్‌బాబు పరీక్షలు నిర్వహించి కంటి డాక్టర్ శ్రీధర్‌గౌడ్ ఆపరేషన్‌లు నిర్వహించారు. ఫాస్ట్ జిల్లా గవర్నర్ కంటి హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ చొరవతో వారి ఆధ్వరనయంలో ఉచితంగా కంటి ఆపరేషన్‌లు నిర్వహించారు. మాకు ఉచితంగా కంటి ఆపరేషన్‌లు చేసి చూపును ప్రసాదించిన మురళీకృష్ణకు వృద్దులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఉచితంగా ఆపరేషన్‌లు నిర్వహించడం పట్ల పలువురు లయన్స్ సభ్యులు డాక్టర్ మురళీకృష్ణను కొనియాడారు.

# రెండో వార్డులో స్మశానవాటిక సమస్యలు పరిష్కారం చేయాలి



*వైరా, మార్చి02,ప్రభాతవార్త:*

వైరా మున్సిపాలిటీ పరిధిలోని రెండో వార్డులో స్మశానవాటిక ఆక్రమణకు గురైందని వసతులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వైరా మున్సిపాలిటీ రెండో వార్డు కౌన్సిలర్ బత్తుల గీత తెలిపారు. గురువారం స్మశానవాటిక సమస్యలపై మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుండి రెండో వార్డు ప్రజలు స్మశానవాటిక సక్రమంగా లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, స్మశానవాటికను, వైకుంఠదామం ఏర్పాటు చేయాలని మున్సిపాల్ అధికారులకు వివరించడం జరిగిందనాననరు. కాని ప్రజల ఇబ్బందులను ఎవరు పట్టించుకోవడం లేదని, శిఖం భూమిగా ఉన్న స్మశానవాటికను ఆక్రమించుకున్నారని అధికారులు జోక్యం చేసుకొని స్మశానవాటిక ఆక్రమణలను వెలికి తీయాలని ఆమె కోరారు. ఈ స్మశాన వాటికకు ప్రజలు పోవాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఉందని, ముళ్ళ పొదల్లో నుంచి పోతుంటే ఏమి జరుగుతుందోనని భయపడుతున్నా మని అధికారులు జోక్యం చేసుకొని స్మశానవాటికలో దహనసంస్కరణలు చేసేందుకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూసే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.

గతంలో అప్పటి కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్ కూడా స్మశానవాటిక పరిస్థితిని నేను వివరించడం జరిగిందని గీత తెలిపారు. ఎంతోమంది మా ప్రాంత పూర్వీకులు స్మశానవాటిక కోసం ఎంతో పోరాటం చేశారని, పోలీసు కేసులు సైతం వారిపై నమోదు చేశారని, అయినా ఇబ్బందులకు గురిచేసినా కూడా మా ప్రాంత స్మశానవాటిక మాకే కావాలని కోర్టులకు వెళితే వారు పెట్టిన కేసులు తప్పు అని చెప్పడం జరిగిందన్నారు. ఈ ప్రాంతంలో ఆక్రమణలకు గురైన స్మశానవాటికను వెలికితీసి హద్దులు ఏర్పాటు చేసి వైకుంఠదామం ఏర్పాటు చేయాలని కౌన్సిలర్ బత్తుల గీత అధికారులను కోరారు. స్మశానవాటిక సమస్యలు పరిష్కారం చేయకపోతే వార్డు ప్రజలతో కలిసి ఆందోళన చేపడతామని ఆమె హెచ్చరించారు.




## గుండె ఆపరేషన్‌కు ఆర్ధిక సహాయం

*వైరా, మార్చి02,ప్రభాతవార్త:*

వైరా లయన్సక్లబ్ ఆధ్వర్యంలో దారా వేణుగోపాలకృష్ణ ఆరు సంవత్సరాల చిన్నారికి హైదరాబాద్‌లోని రెయిన్‌బో హాస్పిటల్‌లో హార్ట్ సర్జరీ నిర్వహించారు. ఫాస్ట్ జిల్లా గవర్నర్ డాక్టర్ మురళీకృష్ణ చొరవతో వారి ఆధ్వర్యంలో లయన్స్‌సభ్యులు నుండి సేకరించిన రూ.30వేల చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందించారు. ఇందిరమ్మ కాలనీలో నివసిస్తున్న రామడుగు నరసింహచారికి యాక్సిడెంట్‌లో కాలు ఫ్రాక్చర్ అయిందని తెలుసుకొని లగడపాటి ప్రభాకర్‌రావు, మురళీకృష్ణ గతంలో సహాయం అందించారు. నరసింహచారి కాలు పరిస్థితి విషమంగా ఉన్నందున బుధవారం లయన్స్ సభ్యుల ద్వారా సేకరించిన రూ.13వేలను వారి కుటుంబ సభ్యులకు వైరా వాసవి కళ్యాణ మండపంలో అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు, జోన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్‌రావు, సభ్యులు ఏపూరి రాజారావు, రామాలయం చైర్మన్ మిట్టపల్లి సత్యంబాబు, అబ్బూరి రమేష్,

## 7వ వార్డు కంటి వెలుగు పరీక్షలు ప్రారంభం



*వైరా, మార్చి02,ప్రభాతవార్త:*

వైరా మున్సిపాలిటీ పరిధిలో 7వ వార్డులో గురువారం కంటి వెలుగు కేంద్రాన్ని ఆ వార్డు కౌన్సిలర్ ఫనితి ఉష ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ ఫనితి ఉష మాట్లాడుతూ వార్డులో ప్రతిఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. దూరదృష్టి దగ్గర దృష్టి సంబంధించిన కంటి అద్దాలు తీసుకోవాలని ఆమె తెలిపారు. శిబిరంలో కంటి వైద్యనిపుణులు ఆప్తాల్మిక్ కంటి వైద్య నిపుణులు పెద్దప్రోలు మాధురి మాట్లాడుతూ మొదటి రోజు 200 మందికి పైగా పరీక్షలు నిర్వహించామని, కంటి అద్దాలు అందించామని తెలిపారు. కంటి వైద్యశిబిరంలో డాక్టర్ టి.ఉదయలక్ష్మి, షేక్ హరిబాబు, డేటా ఎంట్రీ ఆఫీసర్ షేక్ ఇరషదు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్‌లు, వైద్య సిబ్బందితో పాటుగా ఫణితి సైదులు, మత్స్యశాఖ చైర్మన్ రహీం, చావా కుమార్, పోటు మధు, తన్నీరు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## 34వ రోజు ఉచితంగా అల్పాహారం



*వైరా, మార్చి02,ప్రభాతవార్త:*

వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో గత 34 రోజులుగా నిత్య ఉచిత అల్పాహారంను లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ పిలుపు మేరకు వివిధ వార్డులు కూడలి నందు కాలనీ నందు ఉచితంగా అల్పాహారం అందిస్తున్నారు. అందులో భాగంగా వైరా మండలం తాటిపూడి గ్రామం ఎస్సీ కాలనీలో లయన్స్ సభ్యులు యనమద్ది శ్రీను, స్వాతి దంపతులు 200 మందికి అల్పాహారం అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు, మరికంటి రాంగోపాల్, దార్న రాజా, తాతా నిర్మల, తాటిపూడి సర్పంచ్ బట్టా భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# భ్రూణ హత్యలు, వరకట్న వేధింపులతో గంటకో మహిళ మృతి

## -ఆత్మహత్య సమస్యకు పరిష్కారం కాదు -ఖమ్మం జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ టి. శ్రీనివాసరావు






తల్లాడ, మార్చి 02, ప్రభాతవార్త

ఖమ్మం జిల్లాలో భ్రూణ హత్యలతో పాటు వరకట్న వేధింపుల కేసులు అధికంగా ఉన్నాయని, దేశ వ్యాప్తంగా గంటకో మహిళ మృత్యువాతకు గురవుతుందని ఖమ్మం జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ టి. శ్రీనివాసరావు అన్నారు. స్థానిక బాలభారతి విద్యాలయంలో ప్యానెల్ న్యాయవాది ఇమ్మడి లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ క్షణికావేశంతో ఆత్మహత్యలు చేసుకునే వారి సంఖ్య రోజు రోజుకు పెరుగుతుందని, ఆత్మహత్య సమస్యకు పరిష్కారం కాదని, ఆత్మహత్య చేసుకోవడం వలన కుటుంబాలు వీధిన పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని జడ్జి గుర్తు చేశారు. తనకు ఇద్దరు కుమారులు ఉన్నారని, తాను మాత్రం కట్నం తీసుకోనని బహిరంగంగానే వ్యాఖ్యానించారు. సమాజంలో ప్రతి సమస్యను పెద్దగా ఊహించుకుని ఆత్మహత్యలతో జీవితాలను ముగించుకోవద్దని అన్నారు. సమాజంలో ఇటీవల కాలంలో ఆత్మహత్యలు బాగా పెరిగిపోతున్నాయని, ఆత్మహత్యలు చేసుకోవడం వలన సమస్య పరిష్కారం కాదని, ఇంకా అది పెద్దదయ్యే అవకాశం ఉందన్నారు. క్షణికావేశంలో ఆత్మహత్యలు చేసుకోవడం వలన కుటుంబాలు వీధిన పడాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. చిన్నతనం నుంచే క్రమశిక్షణతో మెలిగితే జీవితంలో ఉన్నత స్థానాన్ని పొందవచ్చున్నారు. ఓటమి గెలుపుకు నాంది అనే విధంగా మన నడవడిక ఉండాలన్నారు. సమాజంలో రుగ్మతలుగా మారిన వరకట్నం, అవినీతిని వ్యతిరేకించాలన్నారు. నేడు భ్రూణ హత్యలు కూడా ఖమ్మం జిల్లాలో బాగా పెరిగిపోతున్నాయని, భ్రూణహత్యలను పూర్తిగా అరికట్టాలన్నారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ఇండియాలో వరకట్నం తీసుకోవడం, వేధింపులు, తద్వారా మహిళలు ఆత్మహత్యలు, హత్యలు కూడా జరుగుతున్నాయని వరకట్నం కేసులే ఎక్కువగా వస్తున్నాయని జడ్జి పేర్కొన్నారు. ఆస్తి తగాదాల వలన కూడా గొడవలు జరుగుతున్నాయని వీటన్నింటికి కారణం దురాశ అని అన్నారు. తల్లిదండ్రులను, స్త్రీలను గౌరవిస్తూ సమాజంలో నీతి, నిజాయితీగా ఉండగలిగితే నేరాలు అదుపులో ఉంటాయన్నారు. బాల కార్మిక చట్టం, వయోవృద్ధుల చట్టం, పౌరహక్కుల చట్టంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బాలభారతి విద్యార్థులచే ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అనంతరం జిల్లా జడ్జి శ్రీనివాసరావును, అతిథులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ జడ్జి డాక్టర్ ఎండి. జావెద్ పాషా, వైరా సీఐ టి. సురేష్, తహశీల్దార్ జి. శ్రీలత, ఎంపిడిఓ బి. రవీంద్రారెడ్డి, సర్పంచ్ పి. సంధ్యారాణి, ఎంఈఓ ఎన్. దామోదర్ ప్రసాద్, పంచాయితీ ఈఓ ఉమ, కళాశాల కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్, ప్రిన్సిపాల్ తాళ్ళూరి రామారావు పాల్గొనగా ఈ సందర్భంగా జడ్జి వేదికపై హాజరైన ప్రతి ఒక్కరిని సన్మానించారు.

# డ్రంక్ డ్రైవ్‌లు నిర్వహించి కేసులు పెట్టడం ఏంటి..?

### జిల్లా జడ్జికి పదవ తరగతి విద్యార్థి సూటి ప్రశ్న

తల్లాడ, మార్చి 02, ప్రభాతవార్త

ప్రభుత్వం డంక్ డ్రైవ్‌లు నిర్వహించి కేసులు పెట్టడాన్ని పదో తరగతి విద్యార్థి తోట రాకేష్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ టి. శ్రీనివాసరావును ప్రశ్నించారు. స్థానిక బాల భారతి విద్యాలయంలో గురువారం సాయంత్రం నిర్వహించిన సదస్సులో జడ్జి ప్రసంగిస్తుండగా ఓ వైపు మద్యం విక్రయాలు, గంజాయి అక్రమ రవాణా అవుతుందని, పదే పదే వార్తలు వస్తుండగా ప్రభుత్వమే మద్యం వ్యాపారాన్ని నిర్మూలించి గంజాయి రవాణాను అరికడితే బాగుండేదని, మద్యాన్ని అమ్ముతూ త్రాగే వారిపై కేసులు పెట్టడంపై జడ్జిను ప్రశ్నించగా ఆయన స్పందిస్తూ ముందుగా రాకేష్‌కు అభినందనలు తెలుపుతూ చప్పట్లు కొట్టించి మద్యం వ్యాపారం నిలిపివేయాలని ప్రజల నుండి ఆందోళన వస్తే ప్రభుత్వమే నిర్ణయం తీసుకుంటుందని, ప్రభుత్వానికి కూడా మద్యంపైనే ఆదాయం సమకూరడంతో మౌలిక సదుపాయాలకు నిధులు ఖర్చు చేయాల్సి ఉండటంతో ప్రభుత్వం కూడా ఏమీ చేయలేదని ఆంధ్రాలో మొన్నటివరకు మద్యం విక్రయాలు నిలిపివేస్తే ప్రజల నుండి ఆందోళన రావడంతో తిరిగి అక్కడ ప్రభుత్వం లిక్కర్ వ్యాపారం కొనసాగిస్తుందని చెప్పడంతో విద్యార్థి అడిగిన ప్రశ్నకు జడ్జి సమాధానం చెప్పారు. విద్యార్థి లేవనెత్తిన అంశాన్ని సమావేశంలో పాల్గొన్న తోటి విద్యార్థులు హర్షధ్వానాలతో చప్పట్లు కొట్టారు.

# బేతుపల్లి, గంగారం గ్రామాలలో జోరుగా టిడిపి ప్రచారం



సత్తుపల్లి,మార్చి 2, ప్రభాతవార్త:

ఇంటింటికి తెలుగుదేశం .... గడపగడపకు తెలుగు దేశం రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ప్రచార కార్యక్రమంలో భాగంగా సత్తుపల్లి మండల పరిధిలోని బేతుపల్లి, గంగారం గ్రామాలలో 'ఇంటింటికి తెలుగుదేశం .... గడపగడపకు తెలుగు దేశం' ప్రచార కార్యక్రమం రెండవ రోజు జోరుగా సాగింది. ఖమ్మం పార్లమెంటరి అబ్జర్వర్ కూరపాటి వెంకటేశ్వరరావు, సత్తుపల్లి మండల కన్వీనర్ బొంతు శ్రీనివాసరావు,రూరల్ కన్వీనర్ బండారు చిన్నబాబుల ఆధ్వర్యంలో పై గ్రామాలలో గడపగడపకు ప్రచారం చేపట్టి మహిలలకు బొట్టు పెట్టి ఉమ్మడి తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజి ముఖ్యమంత్రి వర్యులు నందమూరి తారకరామారావు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబుల హయంలో ప్రవేశ పెట్టినటువంటి పలు సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ కరపత్రాలను పంచారు. ఈ సందర్భగా నూతన గ్రామ కమిటిల ఏర్పాటుతో పాటు పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంటు ప్రధాన కార్యదర్శి గుత్తా సీతయ్య, మన్నేని చిన్ని, పాకలపాటి సీతారాములు, ముప్పిడి శ్యామ్ సుధాకర్, కోట సత్యనారాయణ, వడ్లపూడి వేణు, కంచర్ల వెంకటేశ్వరరావు, శ్రీలక్ష్మి, రాచర్ల చందు తదితరులు పాల్గొన్నారు.

# టార్గెట్ లక్ష్యాలు పూర్తి చేయండి

### రోజుకు 49 వేల 500 టన్నుల బొగ్గు ఉత్పత్తిని రవాణ చేయాలి

సత్తుపల్లి, మార్చి 02, ప్రభాతవార్త:

కొత్తగూడెం సింగరేణి ఏరియా పరిధిలోని ఈనెల ప్రతి రోజు కేటాయించినటువంటి 2.50 క్యూబిక్ మీటర్ల ఓబిని, ఓబి రిమూవర్ మరియు రోజుకు 49 వేల 500 టన్నుల బొగ్గు ఉత్పత్తి మరియు రవాణా జరగాలని సింగరేణి సిఎండి చైర్మన్ అండ్ ఎండి. ఎన్ శ్రీధర్ సింగరేణి ఏరియా జిఎం జక్కం రమేష్‌ను ఆదేశించారు. సత్తుపల్లి సింగరేణి గెస్ట్‌హౌస్‌లోగల జిఎం క్యాంపు కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫిరెన్స్‌లో సిఎండి పై విధంగా ఆదేశించారు. ఇందులో ప్రధానంగా ఉత్పత్తి, మరియు ఉత్పాధకత, మరియు రవాణా గురించి మరియు ప్రమాదాలు లేకుండా ఈనెల కేటాయించినటువంటి టార్గెంట్‌ను సిఎండి సూచించారు. స్పందించి జిఎం రమేష్ కొత్తగూడెం ఏరియాకు కేటాయించిన ఉత్పత్తిని, రవాణాను పూర్తి చే స్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం ఎం. శ్రీరమేష్, ఏజిఎం సివిల్ సూర్యనా రాయణ, (ఏజిఎం ఇ అ ండ్ ఎం ) వై. రఘురామ్‌రెడ్డి, ఏజిఎం పర్స నల్ శామ్యూల్ సుధాకర్, జేవిఆర్ ,కిష్టారం ఓసీల పీవోలు ఎ స్. వెంకటాచారి, ఎవి. నర్సింహారావు, భూగర్భ జల వనరుల ఏజెంటు రవీందర్, డిజిఎం ఐఇయోహన్, మేనేజర్ శ్రీ మతి శేషశ్రీ, ఎస్ఇ ఎం వి. కృష్ణయ్య, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ రమణారెడ్డి, అడిషనల్ మేనేజర్ అసిస్టెంట్ బుడగం రామకృష్ణ, సీనియర్ పీవోలు సందీప్, దేవదాస్‌లు పాల్గొన్నారు.




## తలసేమియా వ్యాధిగ్రస్థుల కొరకు రక్తదాన శిబిరం



కల్లూరు, మార్చి 02, ప్రభాతవార్త

తలసేమియా వ్యాధిగ్రస్తుల కొరకు కల్లూరు పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో గురువారం స్వచ్ఛంద శిబిరం కార్యక్రమం నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఏసిపి రామానుజం ఆధ్వర్యంలో సిఐలు హనూక్, కరుణాకర్, కల్లూరు ఎస్సై రఘు ప్రారంభించారు. ఈ శిబిరంలో యువకులు, కళాశాల విద్యార్థినీ విద్యార్థులు, పలువురు ప్రముఖులు పాల్గొని రక్తదానం చేశారు. కార్యక్రమంలో భాగంగా కల్లూరు ప్రింట్ మీడియా అధ్యక్షులు ఉబ్బన ప్రభాకర్‌రావు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రతిభా విద్యాసంస్థల కరస్పాండెంట్ డాక్టర్ లక్కినేని రఘు, చైర్మన్ లక్కినేని ప్రసాద్‌లతో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. రక్తదాన శిబిరం విజయవంతం చేయడంలో ప్రముఖ పాత్ర పోషించిన వారిని ఈ సందర్భంగా ఏసిపి రామానుజం అభినందించారు.

## పెండింగ్ వేతనాలు, బిల్లులు వెంటనే చెల్లించాలి



కల్లూరు, మార్చి 02, ప్రభాతవార్త

పెండింగ్ వేతనాలు, బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ గురువారం కల్లూరు మండల పరిధిలోని మధ్యాహ్న భోజన కార్మికులు ధర్నా అనంతరం ఆర్డిఓ సీహెచ్ సూర్యనారాయణకు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి గత కొన్ని నెలులుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలు, బిల్లులు వెంటనే చెల్లించాలని, అలాగే పెండింగ్‌లో కోడిగుడ్ల బిల్లులు చెల్లించాలని జిల్లా ఏఐటియూసి ఉపాధ్యాయులు వేము రాంబాబు కోరారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు పాగా సత్యవతి, చిట్టెమ్మ, మారెమ్మ, శారద, రామ్ కుమారి, సత్యవతి, దయాకర్‌రావు, వెంకట్ నారాయణ పాల్గొన్నారు.

## డబుల్ బెడ్రూం ఫిర్యాదుదారులపై పరిశీలన

కల్లూరు, మార్చి 02, ప్రభాతవార్త



కల్లూరులోని గత నెలలో డబుల్ బెడ్రూం అర్హులు 231 మందికి గాను 96 మందికి గ్రామసభలో పంపిణీ చేశారు. కల్లూరు పట్టణంలోని డబుల్ బెడ్రూం రాని వారు 27 మంది అనర్హులు. డబుల్ బెడ్రూం పంపిణీపై ఆర్డీఓకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులపై స్పందిం చిన ఆర్డిఓ ఇంటింటికి కల్లూరు పట్టణంలో వెళ్ళి గురువారం పరిశీలించారు. తదుపరి సమాచారం జిల్లా కలెక్టర్‌కు అందించనున్నట్లు ఆర్డీఓ తెలిపారు.



# సిసి రోడ్లు నిర్మాణాలు నెలాఖరులోగా పూర్తి చేయాలి :కందాళ

*నేలకొండపల్లి, మార్చి 2 ప్రభాతవార్త:*

గ్రామాలలోని సిసిరోడ్లు నిర్మాణాలు అన్నింటిని ఈ నెలాఖరు లోగా పూర్తి చేయాలని పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపే ందరరెడ్డి వెల్లడించారు. గతంలో ఇచ్చిన సిసిరోడ్లతో పాటు, ఆతర్వాత ఇచ్చిన సిసిరోడ్ల నిర్మాణాలను తొందరగా పూర్తి చేయాలని ఆయన చెప్పారు. పాలేరు నియోజకవర్గంకు రూ.11కోట్లు మంజూరైనాయని, ఇప్పటి వరకు రూ.5కోట్లు నిధులు వచ్చాయని, మిగిలిన రూ.6కోట్లు నిధులు రావలసి ఉందని ఆయన చెప్పారు. గ్రామాలలో విద్యుత్ సమస్యలు ఏమైనా ఉంటే అధికారులు వెంటనే పరిష్కరించాలని ఆయన చెప్పారు. మనఊరు- మనబడి పనులను వేగంగా పూర్తి చేయాలని ఆయన చెప్పారు. గురువారం నేలకొండపలి ్ల మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన మండల పరిషత్ జనరల్‌బాడీ సమావేశంకు పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ గ్రామాలలో ఏమైనా సమస్యలు ఉంటే అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పరిష్కరించుకోవాలని ఆయన చెప్పారు. నేలకొండపల్లి ఎంపిపి వజ్జ రమ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో తొలుత వివిధ ప్రభుత్వ శాఖల మండల అధికారులు తమ శాఖల ప్రగతి నివేధికలను చదివి వినిపించారు. ఈ సమావేశంలో



నేలకొండపలి ్ల మండల తహసీల్దార్ దార ప్రసాదు మాట్లాడుతూ మత్స్యకారుల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రభుత్వం మండలంలోని వివిద మత్స్య సహకార సంఘాలకు చేపవిత్తనం ఉచితంగా పంపిణీ చేస్తుంటే ఆయా సొసైటీలకు ఫలితాలు అందకుండా కొందరు ప్రయివేట్ వ్యక్తులు చెరువులను 'లీజు' పేరుతో పెత్తనం చేస్తుంటే మత్స్యశాఖ అధికారులు ఏమి చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. దీని పై వెంటనే మత్స్యశాఖ అధికారులు తనకు నివేధిక పంపాలని ఆయన ఆదేశించారు. స్దానిక ఎంపిటిసి మెంబర్ బొడ్డు బొందయ్య మాట్లాడుతూ నేలకొండపలి ్ల పిహెచ్‌సిలో వైద్యులు 24 గంటల పాటు అందుబాటులో ఉండే విధంగా తగిన చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేసారు. అలాగే, విద్యుత్ మోటార్‌లకు అమర్చిన ఆటోమేటిక్ స్టార్టర్లును విద్యుత్ అధికారులు తొలగించవద్దని ఆయన

కోరారు. ఈ సమావేశంలో జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ, నేలకొండపల్లి ఎంపిడివో కే.జమలారెడ్డి, ఎంఇవో బి.రాములు, ఐసిడిఎస్ అధికారిణి జే.బాలత్రిపురసుందరి, నేలకొండపల్లి పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ రచ్చ శ్రావణ్‌కుమార్, రాజేశ్వరపురం పశువైద్యాధికారి డాక్టర్ టి.సంజయరెడ్డి, నేలకొండపలి ్ల, రాజేశ్వరపురం విద్యుత్ ఏఇలు కే.రామారావు, బాలాజీ, ఇజిఎస్ ఏపివో ఆర్.సునీత, ఎన్‌ఎస్‌పి ఏఇ టి.నరేష్, పిఆర్‌ఏఇ శ్రీనివాస్, ప్రొహిబిషన్,ఎక్సైజ్ ఎస్సై శంకర్, మండల బిఆర్‌ఎస్ అధ్యక్షుడు, ముజ్జుగూడెం గ్రామ సర్పంచ్ ఉన్నం బ్రహ్మయ్య, సిడిసి చైర్మన్ నెల్లూరి లీలాప్రసాదు, నేలకొండపల్లి పిఏసిఎస్ చైర్మన్ కోటి సైదారెడ్డి, ఏఎంసి చైర్మన్ నంబూరి శాంత, మండల పరిషత్ కోఆప్షన్ మెంబర్ ఎండి వాజీద్, ఆచార్లగూడెం గ్రామ సర్పంచ్ రేగూరి శ్రాణ్‌కుమార్, మంగాపురం సర్పంచ్ భూక్య సుధాకర్, అమ్మగూడెం సర్పంచ్ గండు సతీష్, చెరువుమాధారం సర్పంచ్ ఈవూరి సుజాత, ఎంపిటిసి మెంబర్ కనమర్లపూడి పుష్పలత, ముజ్జుగూడెం ఎంపిటిసి మెంబర్ మేళ్ళచెరువు అరుణ, కొరట్లగూడెం సర్పంచ్ బచ్చలకూరి జ్యోతి, ఎంపిటిసి మెంబర్ రేగూరి వాసవి, రాయగూడెం ఎంపిటిసి మెంబర్ పఠానపు నాగేశ్వరరావు, మండల పరిషత్ సూపరిండెంట్ బండి భాస్కరరావు, వివిద ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.




## మండలంలో ఎమ్మెల్యే కందాళ విస్తృత పర్యటన



*నేలకొండపల్లి, మార్చి 2 ప్రభాతవార్త:*

పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి గురువారం నేలకొండపలి ్ల మండలంలోని వివిద గ్రామాలలో విస్తృతంగా పర్యటించారు. చెరువుమాధారం గ్రామంలో కల్వరిమాట రక్షణ సువార్త సభ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిభిరంను ఆయన ప్రారంభించారు. ఇటీవల అప్పలనర్సింహపురం గ్రామంలో మార్తి శ్రీను కుమారుడి వివాహంను పురస్కరించుకుని నూతన వధూవరులు మురళి,అలేఖ్యను ఆయన ఆశీర్వదించారు. గ్రామం లోని రామాలయం అభివృద్ధి కోసం తన వంతు ఆర్దిక సహాయం చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అలాగే, అనారోగ్యంతో భాదపడుతున్న శీలం రాంబాబు, యడ్ల వెంకమ్మ, కర్లపూడి కోటయ్యలను పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి పరామర్శించారు. గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాల విద్యార్దులతో ఆయన ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిఆర్‌ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ, సిడిసి చైర్మన్ నెల్లూరి లీలాప్రసాదు, నేలకొండపల్లి పిఏసిఎస్ చైర్మన్ కోటి సైదారెడ్డి, నేలకొండపల్లి పట్టణ బిఆర్‌ఎస్ అధ్యక్షుడు వంగవేటి నాగేశ్వరరావు, కార్యదర్శి గొలుసు రవి, స్దానిక వివిద దేవాలయాల చైర్మన్‌లు రాయపూడి శ్రీనివాసరావు, కూరాకుల నాగేశ్వరరావు, రాజపుత్ర శ్రీనివాససింగ్, బాజా నాగేశ్వరరావు, మండల పరిషత్ కోఆప్షన్ మెంబర్ ఎండి వాజిద్, మండల బిఆర్‌ఎస్ నాయకులు వజ్జా శ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు, కుండా శ్రీనివాసరావు, నంబూరి సత్యనారాయణ, కొండ కనకప్రసాదు, సామాల కోటేశ్వరరావు, ఆదాం పాల్గొన్నారు.

# ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దహనం

*తిరుమలాయపాలెం, మార్చి 2, ప్రభాతవార్త*

కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం సామాన్యులపై అధిక బారాల మోపుతూ కార్పొరేటర్ శక్తులకు ప్రజాధనాన్ని దోచిపెడుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శినున్న నాగేశ్వరావు అన్నారు. తిరుమలాయపాలెం మండల కేంద్రంలో గురువారం రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని ఖమ్మం వరంగల్ జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించి అనంతరం ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు ఈ సందర్భంగానున్నా నాగేశ్వరావు మాట్లాడుతు దేశంలో పేదవాడు బతికే పరిస్థితి లేకుండా నిత్యం గ్యాస్ ధరలు డీజిల్ ధరలు పెట్రోల్ ధరలు పెంచుకుంటూ సామాన్యుడు బలికే పరిస్థితి లేకుండా అయిందని గ్యాస్ ధరలు పెరగడం వల్ల నిత్యవసర ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని వీటిని తగ్గించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికే దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలన్నీటిని ప్రవేట్ ఫారం చేస్తూ పేదవాడి నడ్డిరుస్తున్నారని పెట్టుబడు దారులకు ప్రజాధనాన్ని దోచిపెడుతుందన్నారు. ఒకనాడు పేదవాడిగా ఉన్న ఆదాని ఇయ్యాల దేశంలో అత్యంత ధనవంతుడిగా మారడానికి కారణం బిజెపి ప్రభుత్వం అని దేశ సంపదని కొల్లగొడుతున్నారని ఆయన అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బొంతు రాంబాబు జిల్లా కమిటీ సభ్యులు యర్ర శ్రీనివాసరావు, మండల



కార్యదర్శి కొమ్ము శ్రీను, రైతు సంఘం మండల అధ్యక్షులు బింగి రమేష్, రైతు సంఘం మండల కార్యదర్శి తుళ్లూరు నాగేశ్వరరావు, సిఐటియు మండల కార్యదర్శి వశపొంగు వీరన్న, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు నెర్సుల వెంకటేష్, సిద్దుల వెంకన్న, యశోద సనాతన చారి, బచ్చలకూరి రాములు, ఎస్ కే పాషా, జానాట్యమండలి మండల కార్యదర్శి గుండమాల ఉపేందర్, కొమ్ము వెంకన్న, డచ్చలకూరి రాములు, కోట ఉపేందర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మహిళలు వినూత్న నిరసన

*నేలకొండపల్లి, మార్చి 2 ప్రభాతవార్త:*

కేంద్ర బిజేపి ప్రభుత్వం గ్యాస్ సిలెండర్ ధరలను పెంచడాన్ని నిరసిస్తూ సిపిఐ పార్టీ మండల సహయ కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు ఆధ్వర్యం లో గురువారం నేలకొండపల్లి మహిళలు కట్టెల పొయ్యి పైన వంటలు వండి వినూత్నంగా నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో మారిశెట్టి విజయదుర్గ, ఎచ్చెర్ల శారద, భూక్య భారతి, బడుగు రాజేశ్వరి, కొల్లి గోపాలరావు, బడుగు మాధవరావు, గుడిమెట్ల శ్రీను, మహేశ్వర అప్పారావు, దొడ్డా వెంకన్న, రాజు పాల్గొన్నారు.

# టెన్త్. ఇంటర్ విద్యార్ధినులకు వీడ్కోలు సమావేశం

*ముదిగొండ,మార్చి 2, ప్రభాతవార్త :*

కేజీబీవీ ముదిగొండ పాఠశాల, కళాశాలలోని 10వ తరగతి, ఇంటర్ 2వ ఇయర్ విద్యార్ధినులకు వీడ్కోలు సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తన అనుభవాలను పంచుకున్నారు. అలాగే స్పెషల్ ఆఫీసర్ బమండారు ఇందిర సభాధ్యక్షత వహించి విద్యార్థుల గురించి ఇప్పటి వరకు వారు సాధించిన విజయాలను గుర్తు చేస్తూ ఇంతటితో విధ్యాభ్యాసం ఆపకుండా ఇక ముందు కూడా చదువులు కొనసాగించి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ఈ



సందర్భంగా ముఖ్య అతిథిగా జడ్పీహెచ్ఎస్ ముదిగొండ కాంప్లెక్స్ హెచ్ఎం వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ... చదువుతో పాటు నైతిక విలువలు కలిగి జీవించాలని సూచించారు. అదే విధంగా కాలేజీ పీజీసీఆర్టీ తెలుగు టీచర్ నిర్మల విద్యార్థులు జరగబోయే పరీక్షలలో మంచి ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. స్కూల్ సోషల్ సీఆర్టీ కవిత కూడా విద్యార్థులు కెజీబీవి పాఠశాలకు, కళాశాలకు మంచి మార్కులు సాధించి పేరు తీసుకొని రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయినీలు నిర్మల, రాధ, సీత, రోజ, జ్యోతి, నాగమణి, స్వాతి, పాఠశాల ఉపాధ్యాయినీలు సఫీయ, రజని, కవిత, యాస్మియన్, షంషాద్, సుజాత, సుమలత, పీఈటీ, నిర్మల, సుహాసిని, మాధవి, ఇతర పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## చెట్టును ఢీకొన్న మోటార్ సైకిల్ : యువకునికి తీవ్ర గాయాలు

**కామేపల్లి, మార్చి 2 ప్రభాతవార్త:** చెట్టును మోటార్ సైకిల్ ఢీకొనడంతో యువకుడు తీవ్రంగా గాయపడిన సంఘటన కామేపల్లి మండలం భాసిత్‌నగర్ వద్ద గురువారం రాత్రి చోటు చేసుకుంది. అందుకు సంబంధించిన వివరాలు స్థానికుల కథనం మేరకు ఇలా ఉన్నాయి. జగన్నాథతండా కు చెందిన యువకుడు భూక్యా వంశీ మోటార్ సైకిల్ పై ఖమ్మం వెళ్లుతుండగా అదుపు తప్పి చెట్టును ఢీకొనడంతో

## గ్యాస్ సిలిండర్ ధరను వెంటనే తగ్గించాలి

**కామేపల్లి, మార్చి 2 ప్రభాతవార్త:** పెంచిన వంట గ్యాస్ సిలిండర్ ధరలను వెంటనే తగ్గించాలని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా సంయుక్త మండలాల సహాయ కార్యదర్శి ఎన్‌వీ రాకేష్ కేంద్ర ప్రభుత్వాన్ని గురువారం డిమాండ్ చేశారు. కామేపల్లి మండలం ఆర్కేపురం పంచాయితీ పరిధిలోని హరిచంద్రపురం గ్రామంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 2014లో వంట గ్యాస్ బండ ధర రూ.410 ఉండగా నేడు రూ.1200లకు పెరిగిందన్నారు.

## కృష్ణారావుకు పురస్కారం ప్రధానం

**కామేపల్లి,** కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పార్మసిస్ట్ గా పనిచేస్తున్న కొత్తపల్లి కృష్ణారావుకు గురువారం పురస్కారాన్ని ప్రధానం చేసి ఘనంగా సత్కరించారు. మొగిలి కళా సేవా సమితి వారి ప్రేముంటే చాలు చిత్రం టీజర్ విడుదల సందర్భంగా కవులు, కళాకారులకు సన్మానం లో భాగంగా కృష్ణారావు పురస్కారంను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో చిత్రనిర్మాత, దర్శకుడు మొగిలి నాగేశ్వరరావు, చిత్రం సహ నిర్మాత స్పాన్సర్ తోటపల్లి సృజనకుమార్ చేతుల మీదుగా సత్కారం పొందారు.

# శోభాయమానంగా నూతన సువర్ణ ద్వాదశ దివ్య వాహనాలకు అంకురార్పణ

**-నేడు సువర్ణ ద్వాదశ వాహన ప్రతిష్ట, బంగారు వాహనాలపై స్వామి వారి తిరువీధి సేవ**



**భద్రాచలం, ప్రభాతవార్త :**
భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారికి ప్రవాస భారతీయ సంఘం ఆధ్వర్యంలో 12 నూతన బంగారు ప్లేటెడ్ వాహనాలను దాదాపు రూ.75లక్షల వ్యయం ఖర్చు చేసి స్వామి వారికి సమర్పించారు. ఈ సందర్భంగా ఈ ప్రతిష్ట మహోత్సవంగా భాగంగా గురువారం వేద పండితులు మురళీకృష్ణమాచార్యులు, సీతా రామానుజులు చార్యులు, శ్రీమన్నా రాయణ చార్యులు, రామస్వరూప్‌లు అంకురార్పణ కార్యక్రమాన్ని శోభాయమానంగా నిర్వహించారు. హనుమత్ వాహనంను గుడుగుంట్ల కుటుంబసభ్యులు, గరుఢ వాహనంను టంపా ఛాప్టర్, హంస వాహనంను అట్లాంటా చాప్టర్, గజవాహనంను ఛార్లోటీ, ఆదిశేషవాహనంను వర్జీనియా/డీసీ ఛాప్టర్, సింహ వాహనంను బోస్టన్ చాప్టర్, సూర్యప్రభ వాహనంను స్టోయిస్ చాప్టర్, చంద్రప్రభవాహనంను మేరిల్యాండ్ చాప్టర్, కల్పవృక్ష వాహనంను డా.విజయ లక్ష్మీదేవీ, ప్రసాద్‌పుట్ట కుటుంబం వారు, సార్వ భౌమ వాహనంను అరుణ మరియు డా.శ్రీని వాస్‌సెల్ల కుటుంబసభ్యులు, అశ్వవాహ నంను చికాగో చాప్టర్, సింహవాహనంను బోస్టన్ చాప్టర్, సింహసనంను డా.పావని, సూర్య పందిరి వారు సమర్పించగా ఎన్ఆర్ఐ వాసవి ప్రెసిడెంట్ శ్రీనివాసరావు పందిరి, ప్రాజెక్టు కో.ఆర్డినేటర్ శ్రీరామ్ రంగారావు, ట్రస్ట్ సునీత రాజిపల్లి, లక్ష్మీకాంబోజీలు ఈ ప్రాజెక్టును నిర్వహించారు. అనంతరం వీరందరూ స్థానిక ఆహ్వాన కమిటీకు ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఉదయం 7.29 నిమిషాలకు సువర్ణ ద్వాదశ వాహన ప్రతిష్ట, సాయంత్రం 4 గంటల నుండి బంగారు వాహనాలపై స్వామి వారి తిరువీధి సేవ వైభవంగా జరుగునని ఆహ్వాన కమిటీ బాధ్యులు డా.ఎస్.ఎల్.కాంతారావు తెలిపారు. ఈ సేవలన్ని దేవస్థాన కార్య నిర్వహణాధికారి ఎల్.రమాదేవీ సహకారంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున భక్తులు, ప్రజలందరూ కలిసి పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆహ్వాన కమిటీ సభ్యులు చారుగుళ్ళ శ్రీనివాస్, ఎస్ఎన్వీ రామారావు, జీ.వెంకటాచార్యులు, బండారి కృష్ణయ్య, యశోద రాంబాబు, ఎస్.ధనుంజయ, తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించండి

**-శబరి ఏరియా కార్యదర్శి అరుణ**

**చర్ల, ప్రభాతవార్త :**
113వ అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాటాన్ని మార్చి 8న ఘనంగా నిర్వహించాలని చర్ల - శబరి ఏరియా కమిటీ కార్యదర్శి అరుణ గురువారం పత్రికలకు పంపిన లేఖలో పేర్కొన్నారు. దోపిడీ పాలక వర్గాలు బ్రాహ్మణీయ హిందుత్వ భూస్వాముల వ్యవస్థను బలోపేతం చేస్తూ మార్చి 8న పోరాటపు స్ఫూర్తిని తప్పుదోవ పట్టించిందని, అన్ని రంగాలలో పురుషులతో పాటు పోటీ పడి ముందుండి మహిళలు పనిచేస్తున్నారని గుర్తుచేశారు. ఎంతో అభివృద్ధి చెందిందని



గొప్పలు చెప్పుకుంటున్న కాలంలో కూడా మహిళలపై కుటుంబహింస, రాజ హింస రోజురోజుకు పెరుగుతుందని గల్లీ కో మద్యం దుకాణం, డ్రగ్స్, క్లబ్‌లు, పబ్బులను ప్రోత్సహిస్తూ యువతీ యువకులను మత్తులో ముంచే నిత్యం అరాచకాలను ప్రోత్సహిస్తూ ప్రజల, మహిళల కష్టాల కన్నీళ్ళతో దోపిడీ వ్యవస్థ తన దాహం తీర్చుకుంటుందని విమర్శించారు. అంతేకాక ఎంతో పోరాట స్పూర్తిని కలిగిన మార్చి 8 చరిత్రను కప్పి పుచ్చి మహిళలను తప్పుదోవ పట్టిస్తున్నారని, ముగ్గుల పోటీలు, అందాల పోటీలు నిర్వహించి స్త్రీని పురుషుడికి బానిసగా మానవద సిద్ధాంతాలను ప్రజలపై, మహిళపై రుద్దుతుందని, సామ్రాజ్య వాద విషసంస్కృతి తన లాభాల కోసం వ్యాపారం కోసం మహిళలను ఆటబొమ్మలుగా వాడుకుంటున్నారని విమర్శించారు. మహిళలపై జరుగుతున్న అత్యాచారాలకు, లైంగిక హత్యలకు, వరకట్న హత్యలకు, వ్యతిరేకంగా పోరాడి సాధించుకున్న చట్టాలను నీరు గార్చి దోషులు సమాజంలో శిక్ష అనుభవించకుండా స్వేచ్ఛగా తిరిగేలా పాలక వర్గాలు చేస్తున్నాయని, ఈ వ్యవస్థ న్యాయపోరాటాలను జీర్ణించుకోదు .. న్యాయం అడిగితే నేరస్తులుగా జైలులో బందిస్తున్నారని అన్నారు. బిజేపీ, బిఆర్ఎస్ ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చినప్పటి నుండి మావోయిస్టు పేరుతో సమాధాన్ ప్రహార్ దాడులతో అమాయక ప్రజలపై డ్రోన్ దాడులు చేస్తూ హెలికాప్టర్‌లతో బాంబుల వర్షం కురిపిస్తూ భయభ్రాంతులకు ఆదివాసీలను గురి చేస్తున్నారని అన్నారు. ఆదివాసీ ప్రజలు తమ అస్తిత్వం కోసం జల్, జంగిల్, జమీన్ , ఇజ్జత్ కొరకు అధికారంపై పోరాడుతూనే ఉన్నారని అన్నారు. మానవ హక్కుల చట్టాల అమలుపై పోరాడుతున్న ఉద్యమ కారులపై మహిళ సంఘాలపై, మేధావులపై కేసులు పెట్టి జైలులో నిర్బందిస్తున్నారని విమర్శించారు. ఈ దోపిడీ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాడాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మహిళలపై పెరుగుతున్న అన్ని రకాల హింసలకు వ్యతిరేకంగా పోరడదాం .. శ్రీ పురుష సమాన హక్కుకై పోరాడదాం, నూతన ప్రజాప్రజావిప్లవం వర్ధిల్లాలని చర్ల - శబరి ఏరియా కమిటీ కార్యదర్శి అరుణ పేరిట పత్రికలకు పంపిన లేఖలో పేర్కొన్నారు.



# భీమపాక భూపతిరావు జ్ఞాపకార్థం సరస్వతి శిశుమందిర్‌కు రూ.50వేలు విరాళం

**భద్రాచలం, ప్రభాతవార్త :**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో పుట్టి పెరిగి ఉన్నత చదువులు అభ్యసించి ప్రస్తుతం తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తిగా వ్యవహరిస్తున్న భీమపాక నగేశ్ స్థానికంగా ఉన్న శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలకు రూ.50వేలు విరాళంగా పంపించినట్లు తన మిత్రులు బిల్లిపెల్లి రంగారెడ్డి, శ్రీధర్, రమేష్‌లు తెలిపారు. పాలేరు మాజీ ఎమ్మెల్యే, స్వాతంత్ర సమరయోధులు దివంగత భీమపాక భూపతిరావు జ్ఞాపకార్థం శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాల అభివృద్ధి కొరకు, పాఠ శాలలో విద్యన్యసిస్తున్న విద్యార్థుల అవస రాలకు ఉపయోగ పడేవిధంగా అట్టి ఆర్థిక సహాయాన్ని గురువారం శ్రీ సరస్వతి ప్రధానో పాధ్యాయురాలికి అందజేసినట్లు తెలిపారు.

# తునికాకు ప్రూనింగ్ పనులు వెంటనే చేపట్టాలి




**-మాజీ ఎంపీ డాక్టర్ మిడయం బాబురావు**

**భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:**
భద్రాచలం నియోజకవర్గంలో వేసవి పంట అయినటువంటి తునికాకు సేకరణ ప్రూనింగ్ పనులను వెంటనే చేపట్టాలని, తునికాకు బోనస్ వెంటనే చెల్లించాలని సిపిఎం రాష్ట్ర నాయకులు మాజీ ఎంపీ డాక్టర్ మిడియం బాబురావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ సమావేశం ఎంబీ నర్సారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భద్రాచలం నియోజకవర్గంలో గిరిజన పేదలకు వేసవి పంటగా ఆర్థికంగా ఉపయోగపడుతున్న తునికా కు సేకరణను సంబంధించిన మండకొట్టుడు ప్రూనింగ్ పనులను వెంటనే చేపట్టాలని డాక్టర్ మీడియం బాబురావు కోరారు. భద్రాచలం నియోజకవర్గంలో 2017 నుండి చెల్లించవలసిన తునికాకు పెండింగ్ బోనస్‌ను ప్రభుత్వం విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. వెంటనే బోనస్ చెక్కులను నేరుగా తునికాకు కార్మికులకు అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వంట గ్యాస్ ధరలు పెంచి ప్రజల నడ్డి విరుస్తుందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ అనుకూల విధానాలను ఎండకడుతూ కార్మిక, కర్షక ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ప్రజా సంఘాల ఆధ్వర్యం లో పెద్ద ఎత్తున ప్రచార క్యాంపెయిన్ నిర్వహిం చాలని పిలుపునిచ్చారు. ఈ సమా వేశంలో పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్ బాబు, సున్నం గంగా, వై.వెంకట రామారావు, పి.సంతోష కుమార్, నాదెళ్ల లీలావతి, పట్టణ కమిటీ సభ్యులు ఎన్.నాగ రాజు, డి.సీతాలక్ష్మి, ఇ.కుసు మ, యు.జ్యోతి, జీవనజ్యోతి, పిహెచ్. మాధవరావు, ఎస్‌డి.ఫిరోజ్ ఖాన్, కోరాడ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు శిబిరాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్



**చుంచుపల్లి, మార్చి 2 - ప్రభాతవార్త:**
మండలంలోని విద్యానగర్ కాలనీలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళ్ల పరీక్ష చేయించుకునేందుకు వచ్చిన ప్రజలను మీకు ఎలా తెలిసింది.. మీ కుటుంబ సభ్యులు ఎంత మంది అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. మైక్ ప్రచారం ద్వారా గ్రామంలోని ప్రజలందరికీ కంటి వెలుగు శిబిరం గురించి తెలిసేలా ప్రచారం చేయించాలన్నారు. కంటి వెలుగు కార్యక్రమం విద్యానగర్ కాలనీలో మంచిగా కొనసాగుతుందని సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌వో శిరీష, ఎంపీపీ బదావత్ శాంతి, ఎంపీడీవో సకినాల రమేష్, ఎంపీవో సత్యనారాయణ, తహసీల్దార్ రామకృష్ణ, సర్పంచ్ గోవిందు, కో ఆప్షన్ మెంబర్ వాసిరెడ్డి మురళి, ఈవో బొంతు బాబురావు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# మణుగూరు ఏరియాలో పర్యటించిన చీఫ్ ఆఫ్ సెక్యూరిటీ హనుమంతరావు

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి2 ః**
సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో గురువారం సింగరేణి చీఫ్ ఆఫ్ సెక్యూరిటీ బి.హనుమంతరావు పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన ఓసీ స్టోర్స్‌లో సెక్యూరిటీ విభాగం రికార్డులను, ప్రధాన చెక్‌పోస్టుల వద్ద బొగ్గు లారీల ఇన్, ఔట్ రికార్డులను, కేసీహెచ్‌పీ వేబ్రిడ్జి లారీల మూవ్‌మెంట్ విధానం, గ్లోబల్ వేబ్రిడ్జి, పీకేఓసీ-2 డీజిల్‌బంక్ రికార్డులను పరిశీలించారు. తొలుత ఆయన ఏరియా జీఎం దుర్గం రామచందర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో డీజీఎం(పర్సనల్) సలగల



రమేష్, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ అబ్దుల్ షబ్బీరుద్దీన్, కె.రాజనర్సు, ఎస్కె.అక్బర్, బి.జగన్‌నాయక్, రామ్‌అవతార్ తదితరులు పాల్గొన్నారు.